విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

ఆదివారం 23 మార్చి 2025 8 పేజీలు

టిడ్కో ఇళ్లపై తీవ్ర జాప్యం

- పేదల నివాసాలపై దృష్టి పెట్టని కూటమి ప్రభుత్వం
- లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు తక్షణమే ఇవ్వాలి
- లేదంటే సీపీఐ ఆధ్వర్యంలో గృహ ప్రవేశాలు చేపడతాం
- సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు
- టిడ్కో ఇళ్లను పరిశీలించిన సీపీఐ నగర సమితి

విశాలాంధ్ర-విజయవాడ: టిడ్కో ఇల్లు నిర్మించి సంవత్సరాలు గడుస్తున్న లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నాలు చేయడంలేదు. దీంతో కోట్లాది రూపాయిలు ప్రజా ధనంతో నిర్మించిన ఇల్లు శిథిలావస్థకు మిగతా 2 లో ...

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : ఆదివారం సా॥ : 6:24
సహారి : సోమవారం ఉ॥ : 4:52

వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర-2047 లక్ష్యానికి ముందడుగు

- లక్ష్యాల సాధనలో అధికారులే రథ సారథులు
- వికసిత్ ఎన్‌టీఆర్ జిల్లా సాకారానికి సమష్టిగా కృషి
- 20 సూత్రాల కార్యక్రమాల అమలు కమిటీ ఛైర్మన్ దినకర్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్య సాధన దిశగా ముందడుగు వేద్దామని, లక్ష్యాల సాధనలో అధికారులే రథ సారథులని ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ అన్నారు. లంకా దినకర్ అధ్యక్షతన స్థానిక కలెక్టరేట్‌లో కేంద్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టుల అమలు పురోగతి, మౌలిక సదుపాయాల అంశాలపై శనివారం సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం, డిప్యూటీ సీఎంనేతృత్వంలో పులిచింతల, ప్రకాశం బ్యారేజీ దీర్ఘకాలిక వనరుల ద్వారా జిల్లాలోని అన్ని మండలాలకు సురక్షిత తాగునీరు ఇచ్చే లక్ష్యానికి అవసరమైన ఓవర్ హెడ్ ట్యాంకులు, ఫిల్టర్లు, పైప్ లైన్లతో సవరించిన డీపీఆర్‌తో జల్ జీవన్ మిషన్ అమలుకు నిర్ణయించిన్నట్లు తెలిపారు. అండర్ గ్రౌండ్ మిగతా 2 లో ...

మొక్కజొన్న రైతులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర-ఈపూరు: ప్రభుత్వం సర్టిఫై లేని విత్తనాలను ఎరువులను ప్రభుత్వం నిషేధించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము అన్నారు. మండలంలోని కొచ్చర్ల గ్రామంలో నందిని మొక్కజొన్న విత్తనాలను సాగుచేసి రైతులు నష్టపోయామని ఫోను చేసి తెలియపరచగా కొచర్ల గ్రామానికి వెళ్లి రైతులతో రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము శనివారం కలిసి విషయాన్ని అడిగి తెలుసుకోగ రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. నందిని మొక్కజొన్న కంపెనీ కి సంబంధించిన కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామం కి చెందిన గురు ప్రసాద్ అనే వ్యక్తి కొచ్చర్ల గ్రామంలో రైతుల వద్దకు వచ్చి తను నందిని మొక్కజొన్న విత్తనాలకంపెనీ నుండి వచ్చా నని చెప్పి నమ్మబలికాడని వెల్లడించారు. రైతులను ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో కొచ్చర్ల గ్రామమే కాదని గురజాల నియోజక వర్గంలో శ్రీనగర్ దాచేపల్లి అనేక ప్రాంతాల్లో ఐ టి సి. టాటా అనే కంపెనీలు కూడా ఇదేవిధంగా ఆ ప్రాంతంలో ఈ కంపెనీ ప్రతినిధులమని. మా మొక్కజొన్న విత్తనాల్లో . మెయిల్ ఫిమేల్ విత్తనాలు ఉంటాయని ఈ రెండిటిని కలిపి సాగు చేయాలని ఒక ఎకరాకు 30 నుండి 40 దిగుబడి వస్తుందని విత్తనాలు గుళికలు ఒక ఎకరాకు రూ. 20 వేలు తామే ఇస్తామని రూ 3, 300లు ఒక కింటాకు ఇచ్చి రైతు వద్ద నుండి కొనుగోలు చేస్తామని మబ్యపెట్టారని వెల్లడించారు. ఈపూరు ఎస్ఐతో విషయాన్ని తెలిపారు. ఎస్ఐ స్పందించి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ రైతులు. గోలి అంకారావు, రాజు ల బాజీ మీరా, జ్యోతి కొండ నాయక్, లక్ష్మణ్ నాయక్, కోటేశ్వరమ్మ, శివా నాయక్, పసుపులేటి గోవిందు, పెద్ద కోటేశ్వరరావు, ఏసు నాయక్, నాగేష్ పాల్గొన్నారు.

కృషి, పట్టుదల అవసరం

కేంద్ర మంత్రి పెమ్మసాని

విశాలాంధ్ర-తాడికొండ : విద్యార్థులకు కృషి, పట్టుదల అవసరమని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. తాడికొండ మండలం మోతడక గ్రామ చలపతి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జరిగిన చలపతి మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కేంద్ర మంత్రి పెమ్మసాని మాట్లాడారు. విద్యార్థులు ఏ రంగంలో రాణించాలన్నా కృషి, పట్టుదల అవసరమని నొక్కిచెప్పారు. నేడు ఉన్నత స్థాయిలో ఉన్న వారంతా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన వారేనని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. చదువు పట్ల నిర్లక్ష్యం, మిగతా 2 లో ...

వీఎంసీ బడ్జెట్

రూ.1309.53 కోట్లు

- వ్యయం రూ.1454.58 కోట్లు
- ఇది అంకెల గారడీ బడ్జెట్-విపక్షాలు
- బడ్జెట్‌లో రూ.500 కోట్లు అదనంగా చూపుతున్నారు : పుణ్యశీల

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ నగరపాలకసంస్థ 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.1,309.53 కోట్ల బడ్జెట్‌ను ఆమోదించింది. ఈ ఏడాది రూ.1,309.53 కోట్ల ఆదాయం, రూ.1,414.58 కోట్ల ఖర్చు ఉంటుందని ఆమోదించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన శనివారం 2025-26 వార్షిక బడ్జెట్‌పై కౌన్సిల్ సమావేశం జరిగింది. నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ బడ్జెట్‌పై ప్రసంగించి కౌన్సిల్ ఆమోదం నిమిత్తం కౌన్సిల్ ముందుంచారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర ప్రజలపై ఎలాంటి భారాలు వేయకుండా నగరంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి పాలక వర్గం నాలుగేళ్లు పూర్తి చేసుకుందని తెలిపారు. గడిచిన నాలుగేళ్లలో వందలాది కోట్లు రూపాయిలతో బీటీ, సీసీ రోడ్లు నిర్మాణం, కొండ ప్రాంతాల్లో మిగతా 2 లో ...

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌పై

చర్యలు తీసుకోవాలి

ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ సుభాని

విశాలాంధ్ర-చిలకలూరిపేట: బెట్టింగ్ యాప్స్ నిర్వహించే వారిపై, బెట్టింగ్ యాప్స ప్రమోషన్స్ చేసే వారిపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ సుభాని, తెలుగు యువత నాయకులు షేక్ అబ్దుల్ ఖదీర్ కోరారు. ఈ మేరకు శనివారం అర్బన్ సీఐ పి రమేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు పణంగా పెట్టి, నష్టపోయి అప్పుల కుప్పల్లో కూరుకుపోయే యువత ఆత్మహత్యలు చేసుకుంటున్న ఘటనలు మారుమూల ప్రాంతాల్లోనూ విస్తరించాయని ఆవేదన వ్యక్తం మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

టిడ్కో ఇళ్లపై తీవ్ర జాప్యం

చేరుకుంటున్నాయి. కేవలం కంటితుడుపు ప్రకటనలకే పరిమితం కావడంతో తప్పితే లబ్ధిదారులు టిడ్కో ఇల్లు కేటాయింపులు జరపడంలో కూటమి ప్రభుత్వం తీవ్రజాప్యం చేస్తోందని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మండిపడ్డారు. శనివారం సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో జక్కంపూడి, వేమవరంలో ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్లను వారు పరిశీలించారు. అనంతరం కోటేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలు అమలు చేయడంలో మీనమేషాలు లెక్కిస్తోందని విమర్శించారు. బ్యాంకులు నోటీసులు పరిగణలోకి తీసుకోనవసరంలేదని, రూ.150కోట్లు బకాయిలు డిసెంబర్ నాటికి ప్రభుత్వమే చెల్లిస్తుందని టిడ్కో ఛైర్మన్ వేమూరి అజయ్‌కుమార్ ఇళ్లు సందర్శనలో భారీ నజరానా అంటూ ప్రకటించారని గుర్తు చేశారు. టీడీపీ పాలనలో 6,573 మందిని నగరంలో ఎంపిక చేసి ఇల్లు కేటాయించారని తెలిపారు. వారి నుండి రూ 25వేలు, రూ50వేలు, లక్ష రూపాయలు లబ్ధిదారులతో కట్టించుకుని సంవత్సరాలు గడుస్తున్నా ఇల్లు కేటాయింపులు జరపలేదని చెప్పారు. బ్యాంకుల్లో రుణాలు తీసుకుని, మరొక పక్క డబ్బులు కట్టించుకుని ఇళ్ల కేటాయింపులు చేయకపోవ డంతో లబ్ధిదారులు చాలా ఆవేదనలో ఉన్నారని పేర్కొన్నారు. తక్షణమే ఇల్లు కేటాయించాలని లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో కార్యాచరణ రూపొందించి, లబ్ధిదారులతో ఇళ్ల గృహ ప్రవేశాలు కార్యక్రమాన్ని త్వరలో చేపడతామని కోటేశ్వరరావు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు,కార్యదర్శి వర్గ సభ్యులు .భాస్కరరావు, తాడి పైడియ్య, పంచదార్ల దుర్గాంబ, కొట్టు రమణారావు,కార్యవర్గ సభ్యులు సంగుల పేరయ్య, కంచర్ల నాగేశ్వరరావు, కొడాలి ఆనందరావు,ఓర్సు భారతి, డి.సూరిబాబు. ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి లంకా గోవింద రాజులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు కార్తీక్, పార్టీ నాయకులు రాయన గురునాథం,గుడేల జనార్దన్, దుర్గాసి రమణమ్మ, పడాల తపుడమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర -2047 లక్ష్యానికి ముందడుగు

డ్రెయినేజీకి కేంద్రం 2016లో రూ.460 కోట్లు విడుదల చేసినా ఇప్పటివరకు పూర్తికాకపోవడానికి గత ప్రభుత్వం, కార్పొరేషన్ మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేయకపోవడం ముఖ్యంగా కార్పొరేషన్ నిధులు డైవర్షన్ చేసినందున పనులు పూర్తికాలేదన్నారు. తొమ్మిదేళ్ల కిందట వేసిన అంచనాలతో ఇప్పుడు పని పూర్తికాదు కాబట్టి సవరించిన అంచనాలతో డీపీఆర్ తయారు చేసి, నిధుల సమీకరణపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలుపెట్టాలని అధికారులకు ఆదేశాలివ్వడం జరిగిందన్నారు. ఒక రోజుకు ఉపాధిహామీ వేతనం రూ.300 అయితే జిల్లాలో సగటున రూ.260.27 ఉందని, మొత్తం ఉపాధి కూలీల్లో 45శాతం పైగా ఎస్సీ, ఎస్టీలు ఉన్నారని, మొత్తం వేతనదారుల్లో 50 శాతం పైగా మహిళలున్నట్లు గణాంకాలు చెబుతున్నాయని, వేతనదారులకు రూ.300 వచ్చేలా అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు చెందిన 49,358 మంది మహిళలను లఖ్‌పతి దీదీలుగా తీర్చిదిద్దాలని లక్ష్యాన్ని నిర్దేశించుకుంటే అంతకుమించి 50,470 మందిని గుర్తించడం జరిగిందన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ కలిసికట్టుగా సమష్టి కృషితో జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుదామన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఉపాధి హామీ పథకం, జల్ జీవన్ మిషన్ వంటి పథకాలు జిల్లాలో మంచి ఫలితాలతో అమలయ్యేలా కృషిచేయాల్సి ఉందన్నారు. వచ్చే ఐదేళ్లలో 15 శాతం సుస్థిర వార్షిక వృద్ధిరేటు లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్స్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ రఘురామరాజు, డీఆర్వో లక్ష్మీనరసింహం, సీపీవో శ్రీలత పాల్గొన్నారు.

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ పై చర్యలు తీసుకోవాలి

చేశారు. ఈ గేమ్‌ల ప్రభావానికి చిక్కుకున్న వారు డబ్బులు కోల్పోవడమే కాకుండా సైబర్ నేరగాళ్ల వలలో పడిపోతున్నారని ఆయన వివరించారు.ఆన్‌లైన్ బెట్టింగ్‌లు యువత జీవితాలను దెబ్బ తీస్తున్నాయని వెల్లడించారు. రోజుకు ఎన్నో ప్రాణాలు ఈ జూదాల వల్ల నశిపోతున్నాయనీ, పరిస్థితి మరింత విషమించకముందే తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

కృషి, పట్టుదల అవసరం

అశ్రద్ధ, భయం వద్దని అన్నారు. పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. ఎదుటి వారి పట్ల ఈర్ష్య, ద్వేషభావం వద్దని హితవుపలికారు. సంఘ సంస్కర్తలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు తెనాలి శ్రావణ్‌కుమార్, మాజీ డీజీపీ మాలకొండయ్య, మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ పాతూరి నాగభూషణం, భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ, చలపతి విద్యాసంస్థల ఛైర్మన్ వైవీ ఆంజనేయులు, కేంద్ర సమాచార కమిషనర్ హీరాలాల్ సమరియా, చలపతి విద్యాసంస్థల సెక్రెటరీ సుచిత్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ బకాయిలు చెల్లించాలి

చిలుకూరి వెంకటేశ్వరరావు డిమాండ్

విశాలాంధ్ర-తిరువూరు: జాతీయ ఉపాధి హామీ బకాయిలను కూలీలకు వెంటనే చెల్లించాలని ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తిరువూరు నియోజకవర్గంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులలో భాగంగా పెద్దవరం,ఎర్రమద్దు, గానుగపాడు,చిట్యాల, కోకిలం పాడు, గంపలగూడెం, ఊటుకూరు,సత్యాలపాడు, చెన్నారం,వివిధ గ్రామాల్లో సంఘ నాయకులు పర్యటించి క్షేత్రయ స్థాయిలో పరిశీలించి కూలీల సాధకబాధలను అడిగి తెలుసుకున్నారు. .ఈ సందర్భంగా చిలుకూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కేంద్ర బడ్జెట్లో 3 లక్షల కోట్లు కేటాయించవలసి ఉండగా కేవలం 85 వేల కోట్లు కేటాయించడం తప్పు పట్టారు ప్రతి సంవత్సరం ఉపాధి హామీ పథకం నిధులు తగ్గిస్తూ ఉన్నారని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు.పని ప్రదేశాల్లో టెంట్లు మంచినీరు ఏర్పాటు చేయడం లేదని అన్నారు. ప్రతి ఉపాధి కూలీకి సంవత్సరానికి రూ.200 రోజులు పని దినాలు కల్పించాలని ప్రతిరోజు కూలి 700 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తూము కృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం తిరువూరు నియోజకవర్గం అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు పని దినాలు 200 రోజులు పెంచాలని,రోజు వేతనం 700 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేసవి రోజుల్లో ఉపాధి కూలీలకు మంచినీరు,మజ్జిగ మరియు టెంటు సముదుపాయాన్ని కల్పించి వేసవిలో వారికి ప్రమాదాల సంభవించితే మెడికల్ కిట్టుని అందుబాటులో ఉంచుకొని అన్ని వైద్య సదుపాయాన్ని వెంటనే కల్పించి వారి ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి నరసింహ వనమాలి,సిహెచ్ నాగరాజు,పగటిపల్లి రవి, సిహెచ్ కృష్ణ, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

వీఎంసీ బడ్జెట్ రూ.1309.53 కోట్లు

పలు అభివృద్ధి పనులు, నీటి సరఫరాకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పలు డివిజన్లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, మరమ్మతులు, ఆఫీసు భవనాలు నిర్మాణం, ఇండోర్ స్టేడియం నిర్మాణం, మరమ్మతులు, అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మధురానగర్‌లో రైల్వే ఆర్‌యూబీ ప్రారంభం, పాతపాడు రోడ్డు విస్తరణ, డాగ్ కెన్నెల్ పొడిగింపు, పందుల షెడ్లు నిర్మాణం, అమృత్ 2.0 కింద 15వ ఆర్థిక సంఘం నిధులతో పైప్‌లైన్లు, పంపుసెట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నగరంలో ఉత్పత్తి అవుతున్న చెత్తను తరలించేందుకు పలు వాహనాలు కొనుగోలు చేయటంతో పాటు ఎస్‌డబ్ల్యూఎం షెడ్ నిర్మించినట్లు తెలిపారు. నగరంలో పలు పార్కులు నిర్మాణం, ఆధునీకరణ, కాలువగట్లు బ్యూటిఫికేషన్, ఫుట్‌పాత్‌లు నిర్మాణం, ఫ్లైఓవర్ బ్రిడ్జి దిగువ బ్యూటిఫికేషన్, ఫుడ్ కోర్టులు ఏర్పాటు స్కేటింగ్, వాకింగ్ ట్రాక్, క్రికెట్ నెట్ ప్రాక్టీస్, టెన్నిస్ కోర్టు, షటిల్ కోర్టు, సిట్టింగ్ ఏరియా, ప్రహరీగోడ, గ్రీనరీ, పచ్చదనం పెంపు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. నగరంలో డ్రోన్ల నిఘాతో దోమల నిర్మూలన, పందులు, పశువులు, కుక్కల నిర్మూలన చర్యలు చేపట్టినట్లు చెప్పారు. రెవిన్యూ వి భాగం, పట్టణ ప్రణాళిక, ఎస్టేట్ తదితర విభాగాల ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవటంతో పాటు క్యాపిటల్ ఆదాయంతో కూడా నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ద్వారా పట్టణ జీవనోపాధిని మెరుగుపర్చటం, స్వయం ఉపాధి కార్యక్రమాలు అమలు చేయటంతో పాటు పట్టణ నిరాశ్రయులకు వసతి, వీధి విక్రయదారులకు గుర్తింపు కార్డులు, ఆర్థిక సహాయం అందజేత, స్వయం సహాయక సంఘాలకు జీవనోపాధి, సున్నా వడ్డీకి రుణాలు, పేదలకు ఇళ్ల కేటాయింపు, ఏపీ టిట్కో ద్వారా గృహాలు నిర్మాణం, ఎన్టీఆర్ భరోసా ద్వారా పెన్షన్లు అందిస్తున్నట్లు చెప్పారు. పలు విభాగాల్లో కారుణ్య నియామకాలు, పదోన్నతులు కల్పించినట్లు వివరించారు. ఇది ప్రజా రంజక బడ్జెట్ అని ఆమె పేర్కొన్నారు.

ఇది అంకెల గారడీ బడ్జెట్

2025-26 ఆర్థిక సంవత్సర వీఎంసీ బడ్జెట్ వాస్తవాలకు సుదూరంగా అంకెల గారడీ బడ్జెట్ అని, ఈ బడ్జెట్ వల్ల నగర ప్రజలకు ఒరిగేదేమి లేకపోగా నగర తిరోగమనాన్ని సూచిస్తోందని కార్పొరేషన్‌లోని విపక్షాలైన టీడీపీ, సీపీఎం సభ్యులు పేర్కొనగా అధికార పక్ష సభ్యురాలైన పుణ్యశీల కూడా ఈ బడ్జెట్‌లో రూ.500 అదనంగా లెక్కలు చూపుతున్నారని పేర్కొనటం విశేషం. గత నాలుగేళ్లుగా నగరంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, బడ్జెట్‌లో కేవలం అంకెల గారడీ తప్ప మరొకటి ఉండటంలేదని టీడీపీ ఫ్లోర్ లీడర్ బాలస్వామి, టీడీపీ సభ్యులు ప్రసాద్, సీపీఎం ఫ్లోర్ లీడర్ సత్యబాబు అన్నారు. గత బడ్జెట్‌లో పలు విభాగాలకు కేటాయించిన నిదులను ఖర్చు చేయలేదని ఆధారాలతో సహా చూపించి అధికార పక్షాన్ని నిలదీశారు. కేటాయింపులే చాలా తక్కువగా ఉండగా వాటిలో ఖర్చులు కూడా మరింత తక్కువగా ఉన్నాయని, కేటాయించిన నిదులు ఎందుకు ఖర్చు లేయలేకపోయారని, ఇది అభివృద్ధి ఏవిదంగా అంతుందని నిలదీశారు. నగరంలో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా ఉందని, దోమలు పెరిగి ప్రజలు అంటు రోగాల భారిన పడుతుంటే ఏ చర్యలు తీసుకున్నారని నిలదీశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు లేవని, సరైన వసుతులకు నోచుకోలేదని, స్కూల్స్ వాచ్‌మెన్‌లు, ఆయాలు తదితరులు నేటికీ రూ.4వేల వేతనంతో జీవిస్తున్నారని ఇలాంటప్పుడు ఇది ప్రజా రంజక బడ్జెట్ ఎలా అవుతుందని ప్రశ్నించారు. వాస్తవానికి పలు రంగాలకు నిదులు కేటాయింపులో నిదులు తగ్గింపులో సవరణలు చేపట్టాలని విపక్ష సభ్యులు పట్టుపట్టారు. కాని మేయర్ విపక్ష సభ్యుల సూచనలు, సలహాలను ఏమాత్రం లెక్క చేయకుండా బడ్జెట్‌ను ఆమోదిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, ఇంజనీరింగ్, ప్రజారోగ్యం, పట్టణ ప్రణాళిక, రెవిన్యూ, ఎస్టేట్ విభాగం, ఉద్యాన వనం, వెటర్నరీ తదితర విభాగం అధికారులు పాల్గొన్నారు.

మహిళపై పెట్రోల్ పోశాడు

మహిళకు తీవ్ర గాయాలు

విజయవాడ చిట్టినగర్ వద్ద దారుణం

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: అనుమానం పెనుభూతమైంది. అది మనస్సులో ఉంచుకొని సహజీవనం చేస్తున్న వ్యక్తి మహిళ పై పెట్రోల్ పోసి నిప్పంటించారు. ఈ దారుణ ఘటన విజయవాడ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిట్టినగర్ వీర్ల చంద్రకళ(50) భర్త చనిపోవడంతో 20 ఏళ్లుగా అదే ప్రాంతానికి చెందిన పుల్లారావుతో సహజీవనం కొనసాగిస్తుంది. ఇద్దరు కుమారులు సంతానం. వారు పెళ్లి పెళ్లి చేసుకొని వేరే చోట కాపురం ఉంటున్నారు. చంద్రకళ, పుల్లారావులు చిట్టినగర్ కొండల మార్కెట్ వద్ద నివాసముంటున్నారు. చంద్రకళ మరో వ్యక్తి సన్నిహితంగా ఉంటుందని అనుమానం పెంచుకున్నాడు. ఈ విషయంలో ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. తెల్లవారుజామున గొడవ జరిగింది. ముందుగా తెచ్చి పెట్టుకున్న పెట్రోల్‌ను చంద్రకళపై పోసి నిప్పటించి తలుపు వేసి పరారైయ్యాడు. ఒక్కసారిగా మంటలు, పొగ వ్యాపించడంతో స్థానికులు వెంటనే మంటలను అదుపు చేశారు. 70శాతం వరకు శరీరం కాలిపోయింది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VIJAYAWADA

A.C.P.NO.122/2024

BETWEEN:

MARGADARSI CHIT FUND PVT. LTD. Rep. By it's Sr. Manager cum Foreman, LABBIPET BRANCH, VIJAYAWADA-10. ... DISPUTANT

And

MR. BODIPUDI SAI RAM & OTHERS ...OPPONENTS

OPPONENT NO.2 :

MR. KOSARAJU VEERANAGA MURALI, S/o. K.Veera Naga Suresh, D.No. 28-7-5C, B.R.T.S. Road, Opp : Railway Training Institute, Durgapuram, Vijayawada- 520 003.

Please take notice that the above Dispute filed by the Disputant for recovery of **Rs.13,00,513/-** with subsequen interest, costs, etc., posted to **04-04-2025** for your appearance. In case of your failure to appear before the Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator, D.No.56-6-7A, Maruthi Colony, Opp: Priya Children Hospital, PantaKalava Road, Patamata, Vijayawada-520010 at 10.00 A.M. ON 04-04-2025 either in person or through an Advocate, failing which the matter will be decided exparte.

(By order of the Hon'ble Deputy Registrar of Chits / Arbitrator)

SUNKARA RAJENDRA PRASAD
ADVOCATE FOR DISPUTANT.
VIJAYAWADA-520 002.
VIJAYAWADA, 20-03-2025

గ్రామ పంచాయితీ కార్యాలయము, గండేపల్లి, కంచికచర్ల మండలం

బహిరంగ వేలము ప్రకటన

RC.No.03/SP/2024 తేదీ:21-03-2025

శ్రీయుత డివిజనల్ పంచాయతీ అధికారి, విజయవాడ వారి ఉత్తర్వులు L.Dis.No:242/2025 బి, ది.20-03-2025, ననుసరించి యన్.టి.ఆర్ జిల్లా, కంచికచర్ల మండలము, గండేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల **"సుబ్బరాజు చెఱువులో" 01-07-2024 జులై నుండి 30-06-2026 జూన్** వరకు చేపల ఫలసాయము అనుభవించు హక్కునకు బహిరంగ వేలము ది.**25-03-2025**వ తేదీన మధ్యాహ్నం 03:00 గంటలకు గండేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయమునందు విస్తరణాధికారి (పం.రా & గ్రా.అ) మండల పరిషత్ కంచికచర్ల వారి సమక్షమున నిర్వహించబడును సదరు వేలము నందు పాల్గొనువారు ధరావత్తు **రూ.25,000/- (అక్షరాల ఇరవై ఐదు వేల రూపాయలు)** చెల్లించవలెను. సదరు వేలంపాట షరతులు గ్రామపంచాయితీ కార్యాలయ పని వేళ నందు అడిగి తెలుసుకొనవచ్చును.

గండేపల్లి
తేది.21-03-2025

జె.రత్నాకర్,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ – గండేపల్లి

బాలిక అత్యాచారం కేసులో నలుగురి అరెస్టు

విశాలాంధ్ర-గన్నవరం : మైనర్ బాలిక అత్యాచార కేసులో నలుగురిని అరెస్టు చేసినట్లు అడిషనల్ ఎస్పీ పివివి నాయుడు తెలిపారు. కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు ఆదేశాలు ప్రకారం కేసు దర్యాప్తు భాగంగా ఈనెల 13వ తేదీన జి కొండూరు సంబంధించిన బాలిక వీరపనేనిగూడెం స్నేహితురాలు ఇంటికి వచ్చింది. స్నేహితురాలు తల్లి మందలించటంతో రాత్రి 9:30 నిమిషాలకు భయంతో ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి పారిపోయింది. తల్లిదండ్రులు బాలిక కనబడటం లేదని కేసు నమోదు చేయగా మైనర్ కిడ్నాప్ కేసులో ఇదివరకే ఇద్దరు అరెస్ట్ చేయగా అడిషనల్ ఎస్పీ పివి నాయుడు దర్యాప్తులో నలుగురు అరెస్టు చేసారు. నలుగురిని ఏ 5 కొండేటి అనిల్ (కేసరపల్లి), ఏ 6గా ఉయ్యూరు నవీన్‌కుమార్ (వీరపనేనిగూడెం), ఏ7గా పరస సంజయ్ వర్ధన్ (వీరపనేనిగూడెం), ఏ8గా పరస రాజేష్‌లను అదుపులోకి తీసుకున్నారు. వీరప్పనేనిగూడెం కేసులో ప్రతిభ కనబరిచిన కృష్ణాజిల్లా అడిషనల్ ఎస్పీ వివి నాయుడును గన్నవరం డీఎస్పీ చలసాని శ్రీనివాసరావు హనుమాన్ జంక్షన్ సిఐ కెవివిఎన్ సత్యనారాయణ ఆత్కూరు ఎస్ఐ చావా సురేష్ మరియు సిబ్బందిని కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు ప్రత్యేకంగా అభినందించారు.

ఎక్సైజ్‌దాడుల్లో ఐదుగురి అరెస్టు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట, గంపలగూడెం మండలాల్లో శనివారం నిర్వహించిన దాడుల్లో ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు ఎక్సైజుశాఖ తిరువూరు సీఐ జె.శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని వేమిరెడ్డిపల్లి గ్రామంలో మోపెడ్‌పై నాటుసారా తరలిస్తున్న కొమరగిరి సంధ్యారావును, అతనికి సారా సరఫరా చేసిన వడిత్యా జాన్‌ను అరెస్టు చేసి, మోపెడ్‌ను, లీటరు సారాను స్వాధీనం చేసుకున్నామన్నారు. నరసాపురం గ్రామానికి చెందిన నక్కా నాగేంద్రబాబు, తాతకుంట్ల గ్రామానికి చెందిన జోనెబోయిన కృష్ణలను అరెస్టు చేశామన్నారు. వీరితోపాటు గంపలగూడెం మండలం వావిలాల గ్రామానికి చెందిన మొగిలి మారయ్య, దుగ్గిరాల నాగరాజులను అరెస్టు చేసినట్లు ఆయన

ఉపాధి హామీలో అవకతవకలకు పాల్పడితే చర్యలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని కృష్ణాజిల్లా దోమ పిడి ఎన్ వి శివప్రసాద్ శనివారం అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట 2023 -24 సంవత్సరానికి గాను మండలంలోని 19 గ్రామ పంచాయతీలలో ఖర్చు చేసిన విధానంపై సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VIJAYAWADA
A.C.P.NO.156/2024

BETWEEN:
MARGADARSI CHIT FUND PVT. LTD. Rep. By it's Sr. Manager cum Foreman, LABBIPET BRANCH, VIJAYAWADA-10. ... DISPUTANT
And
MR. CHALAMALA KOTESWARA RAO & OTHERS ...OPPONENTS

OPPONENT NO.3 :
MR. CHALAMALA HARI KRISHNA, S/o. Ch.Balachandra Rao, D.No. 38-89, Anasagaram, Nandigana, NTR Dist- 521185.

Please take notice that the above Dispute filed by the Disputant for recovery of **Rs.4,22,981/-** with subsequen interest, costs, etc., posted to **04-04-2025** for your appearance. In case of your failure to appear before the Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator, D.No.56-6-7A, Maruthi Colony, Opp: Priya Children Hospital, PantaKalava Road, Patamata, Vijayawada-520010 at 10.00 A.M. ON 04-04-2025 either in person or through an Advocate, failing which the matter will be decided exparte.

(By order of the Hon'ble Deputy Registrar of Chits / Arbitrator)

SUNKARA RAJENDRA PRASAD
ADVOCATE FOR DISPUTANT.
VIJAYAWADA-520 002.
VIJAYAWADA, 20-03-2025

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VIJAYAWADA
A.C.P.NO.121/2024

BETWEEN:
MARGADARSI CHIT FUND PVT. LTD. Rep. By it's Sr. Manager cum Foreman, LABBIPET BRANCH, VIJAYAWADA-10. ... DISPUTANT
And
MR. K.B.V.RAMANA & OTHERS ...OPPONENTS

OPPONENT NO.4 :
MR. BHOGADULA LAKSHMI KANTA RAO, S/o. B.Rama Mohan Rao, D.No. 61-7/2-5/5A, 1st Lane, Balaji Nagar, Krishnalanka, Mahita Public School, Vijayawada- 520 013.

Please take notice that the above Dispute filed by the Disputant for recovery of **Rs.10,73,166/-** with subsequen interest, costs, etc., posted to **04-04-2025** for your appearance. In case of your failure to appear before the Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator, D.No.56-6-7A, Maruthi Colony, Opp: Priya Children Hospital, PantaKalava Road, Patamata, Vijayawada-520010 at 10.00 A.M. ON 04-04-2025 either in person or through an Advocate, failing which the matter will be decided exparte.

(By order of the Hon'ble Deputy Registrar of Chits / Arbitrator)

SUNKARA RAJENDRA PRASAD
ADVOCATE FOR DISPUTANT.
VIJAYAWADA-520 002.
VIJAYAWADA, 20-03-2025

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VIJAYAWADA
A.C.P.NO.123/2024

BETWEEN:
MARGADARSI CHIT FUND PVT. LTD. Rep. By it's Sr. Manager cum Foreman, LABBIPET BRANCH, VIJAYAWADA-10. ... DISPUTANT
And
MR. N.V.RAMANA MURTHY & OTHERS ...OPPONENTS

OPPONENT NO.1 :
MR. NUTHALAPATI VENKATA RAMANA MURTHY S/o. N.Nageswara Rao, D.No. 8-163, Kakatiya Nagar, Nandigama- 521185, NTR District.

OPPONENT NO.2
MR.SURYAVAMSI PRAKASH S/o. S.Ganapathi Rao, Flat Ni. 303, D.No. 15-134/3, Srinivasa Towers, Sunkaravari Street, Nandigama- 521185, NTR District.

Please take notice that the above Dispute filed by the Disputant for recovery of **Rs.50,06,940/-** with subsequen interest, costs, etc., posted to **04-04-2025** for your appearance. In case of your failure to appear before the Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator, D.No.56-6-7A, Maruthi Colony, Opp: Priya Children Hospital, PantaKalava Road, Patamata, Vijayawada-520010 at 10.00 A.M. ON 04-04-2025 either in person or through an Advocate, failing which the matter will be decided exparte.

(By order of the Hon'ble Deputy Registrar of Chits / Arbitrator)

SUNKARA RAJENDRA PRASAD
ADVOCATE FOR DISPUTANT.
VIJAYAWADA-520 002.
VIJAYAWADA, 20-03-2025

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VIJAYAWADA
A.C.P.NO.113/2024

BETWEEN:
MARGADARSI CHIT FUND PVT. LTD. Rep. By it's Sr. Manager cum Foreman, LABBIPET BRANCH, VIJAYAWADA-10. ... DISPUTANT
And
MRS. A. ARUNA KUMARI & OTHERS ...OPPONENTS

OPPONENT NO.4 :
MR. PADIGALA RAVI, S/o. P.Veeraiah, D.No.5-75/1, V.M.BANJARU [Village] Main Road, PENUBALLY (MANDAL] Khammam, Telangana – 507 302.

OPPONENT NO.6
MR.KANDHIMALLA PITCHAIAH S/o.K.Venkateswarlu, D.No.54-13/5-11A, Plot No.184, Srinivasanagar Bank Colony, Road No.3, VIJAYAWADA-520008.

Please take notice that the above Dispute filed by the Disputant for recovery of **Rs.4,11,040/-** with subsequen interest, costs, etc., posted to **04-04-2025** for your appearance. In case of your failure to appear before the Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator, D.No.56-6-7A, Maruthi Colony, Opp: Priya Children Hospital, PantaKalava Road, Patamata, Vijayawada-520010 at 10.00 A.M. ON 04-04-2025 either in person or through an Advocate, failing which the matter will be decided exparte.

(By order of the Hon'ble Deputy Registrar of Chits / Arbitrator)

SUNKARA RAJENDRA PRASAD
ADVOCATE FOR DISPUTANT.
VIJAYAWADA-520 002.
VIJAYAWADA, 20-03-2025

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VIJAYAWADA
A.C.P.NO.150/2024

BETWEEN:
MARGADARSI CHIT FUND PVT. LTD. Rep. By it's Sr. Manager cum Foreman, LABBIPET BRANCH, VIJAYAWADA-10. ... DISPUTANT
And
MR.N.KIRAN KUMAR & OTHERS ...OPPONENTS

OPPONENT NO.2 :
MR. VARIGANJI VISWESWARA RAO, S/o. V.Nageswara Rao, D.No.48-15-23, Opp : New Government Hospital, Nagarjuna Nagar, Vijayawada- 520 008.

OPPONENT NO.5
MRS. TALLAM SWAROOPA W/o. T.Venkata Satya Mahadev, D.No. 7-97, Flat No. 202, K.Nivas, Backside of Sivalayan Road, Gollapudi, Vijayawada- 521 225.

Please take notice that the above Dispute filed by the Disputant for recovery of **Rs.1,23,582/-** with subsequen interest, costs, etc., posted to **04-04-2025** for your appearance. In case of your failure to appear before the Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator, D.No.56-6-7A, Maruthi Colony, Opp: Priya Children Hospital, PantaKalava Road, Patamata, Vijayawada-520010 at 10.00 A.M. ON 04-04-2025 either in person or through an Advocate, failing which the matter will be decided exparte.

(By order of the Hon'ble Deputy Registrar of Chits / Arbitrator)

SUNKARA RAJENDRA PRASAD
ADVOCATE FOR DISPUTANT.
VIJAYAWADA-520 002.
VIJAYAWADA, 20-03-2025

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VIJAYAWADA
A.C.P.NO.165/2024

BETWEEN:
MARGADARSI CHIT FUND PVT. LTD. Rep. By it's Sr. Manager cum Foreman, LABBIPET BRANCH, VIJAYAWADA-10. ... DISPUTANT
And
MR. GUNTURU VARUN & OTHERS ...OPPONENTS

OPPONENT NO.1 :
MR. GUNTURU VARUN, S/o. G.Radha Krishna, F.No. A-2, Gandsh Krupa Towers, D.No. 32-6-9A, Beside Coastal Bank, Visalaandhra Road, Prajasakthinagar Vijayawada- 520 010.

OPPONENT NO.4 :
MR. MANDAVA KOTESWARA RAO, S/o. M.M.Subba Rao, D.No. 5-43, Near ZPH School, Penamaluru Post & Mandal, Krishna Dist- 521139.

Please take notice that the above Dispute filed by the Disputant for recovery of **Rs.25,19,223/-** with subsequen interest, costs, etc., posted to **04-04-2025** for your appearance. In case of your failure to appear before the Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator, D.No.56-6-7A, Maruthi Colony, Opp: Priya Children Hospital, PantaKalava Road, Patamata, Vijayawada-520010 at 10.00 A.M. ON 04-04-2025 either in person or through an Advocate, failing which the matter will be decided exparte.

(By order of the Hon'ble Deputy Registrar of Chits / Arbitrator)

SUNKARA RAJENDRA PRASAD
ADVOCATE FOR DISPUTANT.
VIJAYAWADA-520 002.
VIJAYAWADA, 20-03-2025

బహిరంగ ప్రకటన

మా క్లయింటు అయిన **తేలప్రోలు ప్రతాప్, తండ్రి (లేటు) రామసుబ్బారావు,** డోర్ నెం. 76-9-22/2, ఆకుల రాజేశ్వరరావు వీధి, విద్యాధరపురం, విజయవాడ- 12 వారి సంజాయిషీపొంది యావన్మందికి తెలియజేయునదిఏమనగా...

మా క్లయింటు విజయవాడ సీతారంపురం బ్రాంచ్ కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్ నందు తన 178.90 గ్రాముల బంగారు ఆభరణములను కుదువ పెట్టి **రు.5,50,500/-లు** గోల్డు లోను తీసుకొని యున్నాడు. తరువాత అనేక పర్యాయములు మా క్లయింటు సదరు కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్ సీతారంపురం బ్రాంచ్ విజయవాడ, బ్రాంచ్ మేనేజరు గారిని తాను తీసుకున్న గోల్డ్ లోను డబ్బులను వడ్డీతో సహా తీసుకొని మా క్లయింటుయొక్క గోల్డు ఆభరణములను తిరిగి ఇవ్వమనగా, సదరు బ్రాంచ్ మేనేజర్ తిరిగి ఇవ్వకుండా కాలయాపన చేస్తూ వస్తున్నాడు. సదరు బంగారు ఆభరణముల విషయమై మా క్లయింటు **ఎస్.ఆర్.నెం.674/2025 ఇన్ సి.పి.నెం. /2025** అనే కేసును సదరు కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్ సీతారంపురం, విజయవాడ బ్రాంచ్ వారిపై జిల్లా వినియోగదారుల కమీషన్, విజయవాడ వారి కోర్టు నందు దాఖలు చేయగా, సదరు కేసు పెండింగ్లో ఉన్నది.

ఇది ఇలావుండగా సదరు కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్ బ్రాంచ్ మేనేజరు పైన పేర్కొన్న మా క్లయింటు యొక్క బంగారు ఆభరణాలను వేలం వేయుటకు **ది.24-03-2025**వ తేదీని ఖరారుచేసినట్లు పేపరు ప్రకటన వేసినట్లు కూడా మా క్లయింటుకు తెలిసినది.

కనుక సదరు కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్, సీతారంపురం, విజయవాడ బ్రాంచ్‌లో మా క్లయింటు యొక్క బంగారు ఆభరణాలకు సంబంధించి కోర్టులో కేసులు పెడింగ్లో వున్నాయనియు మరియు సదరు ఆభరణముల వేలం చెల్లనేరదనియు ఈ బహిరంగ ప్రకటన ద్వారా యావన్మందికి తెలియజేయటమైనది.

పాల్ పైడిముక్కల యం. కిషోర్, కె.యస్.రాజు, యం. విజయకుమార్, పి. కల్పన, యస్.కె అహ్మద్,
న్యాయవాదులు, గాంధీనగర్, విజయవాడ-3.
సెల్ నెం. 9989085279
విజయవాడ, ది.22-03-2025

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VIJAYAWADA
A.C.P.NO.167/2024

BETWEEN:
MARGADARSI CHIT FUND PVT. LTD. Rep. By it's Sr. Manager cum Foreman, LABBIPET BRANCH, VIJAYAWADA-10. ... DISPUTANT
And
MR. GUNTURU VARUN & OTHERS ...OPPONENTS

OPPONENT NO.1 :
MR. GUNTURU VARTUN, S/o. G.Radha Krishna, F.No. A-2, Gandsh Krupa Towers, D.No. 32-6-9A, Beside Coastal Bank, Visalaandhra Road, Prajasakthinagar Vijayawada- 520 010.

OPPONENT NO.4
MR. MANDAVA KOTESWARA ROA, S/o. M.Sbba Rao. , D.No. 5-43, Near ZPH School, Penamaluru Post & Mandal, Krishna Dist.

Please take notice that the above Dispute filed by the Disputant for recovery of **Rs.45,02,157/-** with subsequen interest, costs, etc., posted to **04-04-2025** for your appearance. In case of your failure to appear before the Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator, D.No.56-6-7A, Maruthi Colony, Opp: Priya Children Hospital, PantaKalava Road, Patamata, Vijayawada-520010 at 10.00 A.M. ON 04-04-2025 either in person or through an Advocate, failing which the matter will be decided exparte.

(By order of the Hon'ble Deputy Registrar of Chits / Arbitrator)

SUNKARA RAJENDRA PRASAD
ADVOCATE FOR DISPUTANT.
VIJAYAWADA-520 002.
VIJAYAWADA, 20-03-2025

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VIJAYAWADA
A.C.P.NO.166/2024

BETWEEN:
MARGADARSI CHIT FUND PVT. LTD. Rep. By it's Sr. Manager cum Foreman, LABBIPET BRANCH, VIJAYAWADA-10. ... DISPUTANT
And
MR. KILARU SAHITHI CHOUDARY & OTHERS ...OPPONENTS

OPPONENT NO.2 :
MR. GUNTURU VARUN, S/o. G.Radha Krishna, F.No. A-2, Gandsh Krupa Towers, D.No. 32-6-9A, Beside Coastal Bank, Visalaandhra Road, Prajasakthinagar Vijayawada- 520 010.

OPPONENT NO.3
MR. EDARA SURENDRANATH, S/o. E.Narayana Rao, D.No. 10-98, Opp : Time Hospital, Sajja Krishna Murthy Road, Ashonagar, Vijayawada- 520 007.

Please take notice that the above Dispute filed by the Disputant for recovery of **Rs.41,11,812/-** with subsequen interest, costs, etc., posted to **04-04-2025** for your appearance. In case of your failure to appear before the Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator, D.No.56-6-7A, Maruthi Colony, Opp: Priya Children Hospital, PantaKalava Road, Patamata, Vijayawada-520010 at 10.00 A.M. ON 04-04-2025 either in person or through an Advocate, failing which the matter will be decided exparte.

(By order of the Hon'ble Deputy Registrar of Chits / Arbitrator)

SUNKARA RAJENDRA PRASAD
ADVOCATE FOR DISPUTANT.
VIJAYAWADA-520 002.
VIJAYAWADA, 20-03-2025

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VIJAYAWADA
A.C.P.NO.155/2024

BETWEEN:
MARGADARSI CHIT FUND PVT. LTD. Rep. By it's Sr. Manager cum Foreman, LABBIPET BRANCH, VIJAYAWADA-10. ... DISPUTANT
And
MRS. BONDILI VEMALA BAI & OTHERS ... OPPONENTS

OPPONENT NO.1 :
MRS. BONDILI VEMALA BAI , W/o. B.Ravindra Singh, F.No. 209, L.V.Homes Kolanukonda,Tadepalli (M), Guntur District- 522 502.

OPPONENT NO.2
MR. BONDILI KIRAN SINGH, S/o. B.Ravindra Singh, Real Estate, Flat No. 209, L.V.Homes, Kolanukonda, Tadepalli (M), Guntur District- 522 502.

OPPONENT NO.5
MR.KANDULA SRIKANTH, S/o. K.Venkateswara Rao, D.No. 1-2-2, Thotalo Road, Kanuru, Vijayawada- 520 007.

Please take notice that the above Dispute filed by the Disputant for recovery of **Rs.4,21,904/-** with subsequen interest, costs, etc., posted to **04-04-2025** for your appearance. In case of your failure to appear before the Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator, D.No.56-6-7A, Maruthi Colony, Opp: Priya Children Hospital, PantaKalava Road, Patamata, Vijayawada-520010 at 10.00 A.M. ON 04-04-2025 either in person or through an Advocate, failing which the matter will be decided exparte.

(By order of the Hon'ble Deputy Registrar of Chits / Arbitrator)

SUNKARA RAJENDRA PRASAD
ADVOCATE FOR DISPUTANT.
VIJAYAWADA-520 002.
VIJAYAWADA, 20-03-2025

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VIJAYAWADA
A.C.P.NO.160/2024

BETWEEN:
MARGADARSI CHIT FUND PVT. LTD. Rep. By it's Sr. Manager cum Foreman, LABBIPET BRANCH, VIJAYAWADA-10. ... DISPUTANT
And
MR. GOTETI VENKATA SATYA HARIS CHANDRA PRASAD & OTHERS ...OPPONENTS

OPPONENT NO.3 :
MR. SANKABATTULA CHANDRA SEKHAR, S/o. S.Radha Krishna, F.No. 504, V.R.R.Vaibhavam., A.Block, Bandar Road, Porakni, Penamaluru, Krishna Dist. 521137..

OPPONENT NO.4
MR. MUPPIRISETTY SIVA PARVATHI GOVINDA KUMAR, S/o. M.Anjaneyulu, Flat No. 310, Prudhvi Enclave, Inner Ring Road, Kandrika, Ajit Singh Nagar, Vijayawada- 520 015.

Please take notice that the above Dispute filed by the Disputant for recovery of **Rs.23,72,450/-** with subsequen interest, costs, etc., posted to **04-04-2025** for your appearance. In case of your failure to appear before the Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator, D.No.56-6-7A, Maruthi Colony, Opp: Priya Children Hospital, PantaKalava Road, Patamata, Vijayawada-520010 at 10.00 A.M. ON 04-04-2025 either in person or through an Advocate, failing which the matter will be decided exparte.

(By order of the Hon'ble Deputy Registrar of Chits / Arbitrator)

SUNKARA RAJENDRA PRASAD
ADVOCATE FOR DISPUTANT.
VIJAYAWADA-520 002.
VIJAYAWADA, 20-03-2025

అంబడిపూడి చిన్నపాతపాటి వర్ధంతి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : స్థానిక చలసాని నగర్‌లోని సిద్దెం కృష్ణారెడ్డి భవన్ వద్ద సీపీఐ 17, 18 డివిజన్ కమిటీల ఆధ్వర్యంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు, 17, 18 డివిజన్‌ల ఇన్‌ఛార్జ్ సంగుల పేరయ్య అధ్యక్షతన పార్టీ నాయకులు అంబడిపూడి చిన్నపాతపాటి 4వ వర్ధంతి శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ స్థానిక సీనియర్ నాయకులు జల్లి చిన్నారావు, సీపీఐ 17వ డివిజన్ కార్యదర్శి సయ్యద్ సుభానీ, ఇతర నాయకులు, పార్టీ సభ్యులు చిన్న పాతపాటి చిత్ర పటానికి పూలమాల వేసి విప్లవ జోహార్లుతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేరయ్య మాట్లాడుతూ భాస్కరరావుపేట నుండి అంబడి పూడి చిన్నపాతపాటి కమ్యూనిస్టు భావజాలంతో యువజన సమాఖ్యలో, పార్టీ కార్యక్రమాల్లో చాలా చురుగ్గా పాల్గొని పనిచేసినట్లు తెలిపారు. పార్టీ నాయకులు జల్లి చిన్నారావు, పప్పుల కోటేశ్వరరావు, ఉస్తేల కోటేశ్వరరావు, ఆయన చిన్న సోదరుడు అంబడిపూడి చిన్న అందరం భాస్కరరావు పేటలో పార్టీ పట్ల అంకితభావంతో పని చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. అక్కడ నుంచి చలసాని నగర్ వచ్చిన తర్వాత కూడా నేటి వరకూ ప్రజా సమస్యలపై పార్టీ పిలుపు మేరకు చురుకైన పాత్ర పోషించిన ఆయన ఆరోగ్య సమస్యల కారణంగా నేడు మనకు దూరమయినట్లు చెప్పారు. ఆయనలేని తోటు పార్టీకి తీరనిలోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ 18వ డివిజన్ సహాయ కార్యదర్శి కూరాకుల స్టాలిన్, 18వ డివిజన్ సీపీఐ సహాయ కార్యదర్శి గుంజా క్రాంతి కుమార్, 17వ డివిజన్ సీపీఐ సహాయ కార్యదర్శి తోట ప్రవీణ్, 18వ డివిజన్ కోశాధికారి పాశం ఆంజనేయులు, 17వ డివిజన్ కోశాధికారి సూదపనేని అర్జున్, 18వ డివిజన్ ఎఐవైఎఫ్ అధ్యక్షులు షేక్ నజీర్, 18వ డివిజన్ ఏఐఎస్ఎఫ్ కోశాధికారి మేడెబోయిన వెంగళరావు బ్రాంచి కమిటీ సభ్యులు మహంకాళి జగన్నాథం, పార్టీ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హైకోర్ట్ న్యాయమూర్తిని కలిసిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-మచిలీపట్నం : హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పోర్ట్ పోలియో న్యాయమూర్తి అయిన గౌరవనీయులైన రవి నాథ్ తిలహరి ని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు, ఐపిఎస్., బెల్ అతిథి గృహంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

రెండు కేంద్రాలలో విద్యార్థులకు సంస్కృతం పరీక్షలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల్లో భాగంగా శనివారంకూచిపూడి, కోసూరు హై స్కూల్స్ లోని పరీక్షా కేంద్రాలలో పదవ తరగతి విద్యార్థులు సంస్కృతం(1) పేపర్ పరీక్షలను రాశారు. ఈ కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం బి సురేష్ (ఎంఈఓ తోటవల్లూరు),, లాల్ బహదూర్ (ఏఎస్ఐ, ఏఆర్, మచిలీపట్నం), కే సుబ్రహ్మణ్యం (రెవెన్యూ శాఖ గుడివాడ) తనిఖీలు నిర్వహించి సి ఎస్ అమిరెడ్డి అనుపల్లవి భువనేశ్వరి. డివో చంద్రశేఖర్ (కూచిపూడి), సి ఎస్ కే శిరీష, డివో పి శ్రీనివాసరావు (కోసూరు) ల నుంచి వివరాలు సేకరించారు. అలాగేఎస్పై కె.ఎన్ విశ్వనాథ్ కూచిపూడి కేంద్రాన్ని, ఎంఈఓ-2 కే శ్రీలక్ష్మి కోసూరు కేంద్రాన్ని పరిశీలించారు.

మేధోసంపత్తి హక్కులపై అవగాహన

విశాలాంధ్ర-కూచిపూడి : కృష్ణా విశ్వ విద్యాలయం పరిధిలోని మొవ్వ వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో శనివారం ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ (మేధో సంపత్తి హక్కులు) పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల వైయస్ ప్రిన్సిపాల్ మరియు ఐక్యుఏసి కోఆర్డినేటర్ కె.ఆర్ మంజుల అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా ఎస్. మంజుధర్ పేటెంట్ ఇంజనీర్ సుస్మిత రాహుల్ భట్నాసి పాల్గొని పలు విషయాలను వివరించారు అభివృద్ధి చెందుతున్న దేశాలలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందటం తోపాటు పరిజ్ఞానం విస్తరించడంతో ఆవిష్కరణలు మరియు సృష్టిలో రోజువారి వ్యవహారంగా మారాయని వివరించారు. ఈ సందర్భంగా ఐ పి ఆర్ సెల్ సమాజానికి అనుకూలమైన పరిశోధన భావనలను విలువైన పేటెంట్లుగా మార్చడానికి కట్టుబడి ఉన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

అలినఖీపాలెంలో 'ఇమామ్ అలి' వర్ధంతి

విశాలాంధ్ర-పమిడిముక్కల: అలినఖీపాలెంలో "హుస్సేన్ కమిటీ" ఆధ్వర్యంలో ఇమామ్ అలి కి ఘనంగా నివాళులర్పించారు.శనివారం సదరు గ్రామంలో ఇమామ్ అలి వర్ధంతి సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.ఇమామ్ అలి రంజాన్ మాసం లో 21వ రోజున ఉగ్రవాది చే మరణించారని ప్రత్యేకంగా షియా ముస్లిం లు దుఃఖ గీతాలు ఆలపిస్తూ పీర్లు ను పుర వీధుల్లో ఊరేగించి ఆయనకు నివాళిగా రక్త తర్పణం చేశారు.

పంట కుంటలు తవ్వుదాం భూగర్భ జలాలు పెంచుదాం

విశాలాంధ్ర-తిరువూరు: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రపంచ జల దినత్సవం కార్యక్రమం సందర్భం గా శనివారం లక్ష్మీపురం గ్రామంలో ఇంకుడు గుంట తీయుట ప్రారంభించారు. సర్పంచ్ గొల్ల మండల శ్రీనివాసరావు,ఉప సర్పంచ్ వేముల సీతారాములు,పార్టీ సభ్యులు మిద్దె నరసింహ రావు,బాలమర్తి అప్పారావు,పెద్ద అప్పారావు, ఉపాధి హామీ సిబంది మరియు ఫీల్డ్ అసిస్టెంట్ కిన్నెర నాగరాజు,ఉపాధి హామీ కూలీలు,గ్రామ పెద్దలు,గ్రామ రైతులు తదితరులు పాల్గొనటం జరిగింది.

పేర్ని నాని నీతి మాటాలు హస్యస్పందం : యలవర్తి

విశాలాంధ్ర-గుడివాడ : మచిలీపట్నం లోని ప్రజలు నిన్ను రాజకీయ అనర్హుడిగా చూడడం వల్లే నీ కొడుకును ఎమ్మెల్యే పోటీ చేస్తే ప్రజలు ఏ విధంగా తిరస్కంచారో అందరికి తెలుసునాని, నీవు చేసి అక్రమలను ప్రభుత్వం బయట పెడుతుందని అక్కసుతో ఉన్న నీవు గుడివాడ వచ్చి టిడిపిని విమర్శించడం చూస్తుంటే హస్యస్పదంగా ఉందని ఎన్టిఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయంలోని ప్రజా వేదికలో టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు అధ్వర్యంలో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యలవర్తి మాట్లాడుతూ గురివింద గింజా ఏ విధంగా తాన కింద్ర ఉన్న రంగును మార్చితుందో అదే విధంగా రాష్ట్రనీ దోచుకు తిన్న నాయకులు నేడు టిడిపి ప్రభుత్వని విమర్శించడం హస్యస్పందంగా ఉందన్నారు. రూరల్, నందివాడ మండలల అధ్యక్షులు వాసే మురళీ, సన్యాసిరావు, మాజీ కౌన్సిలర్లు అడుసుమిల్లి శ్రీనివాసరావు, వసంతవాడ దుర్గారావు, శౌంరి రామకృష్ణ, నాయకులు షేక్ సర్కార్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ జల దినోత్సవం

విశాలాంధ్ర-ఏ కొండూరు : ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా భూ జలాల సంరక్షణలో భాగంగా ఏ కొండూరు మండలంలోని ఉపాధి హామీ పథకం ద్వారా రైతుల పంట పొలాల్లో నీటి కుంటల నిర్మాణానికి ఏ కొండూరు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గద్దె కృష్ణారెడ్డి శనివారం భూమి పూజ కార్యక్రమం చేశారు. మాజీ సర్పంచ్ మోర్ల తిరుపతిరావు న్యాయంపల్లి రామకృష్ణ బెజవాడ శంకర్ జంగా కిషోర్ మేకల జాన్ నరేగా సిబ్బంది పాల్గొన్నారు

ప్రైమరీ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేసిన ఆర్డీఓ



విశాలాంధ్ర-నందిగామ : మండలం లోని గోళ్లమూడి గ్రామంలోని పి హెచ్ సి(ప్రైమరీ హెల్త్ సెంటర్)ను నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి కే బాలకృష్ణ శనివారం తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో పీహెచ్సీ నందు అందించే వైద్య సేవలు, మందులు మరియు పీహెచ్సీ నందు గల సౌకర్యాలను పరిశీలించారు. పి హెచ్ సి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి అని, సిబ్బంది అందుబాటులో ఉండాలి అని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో నందిగామ తహసీల్దార్ ఎన్ సురేష్ బాబు మరియు సిబ్బంది పాలుగొన్నారు.

వైసీపీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. స్థానిక మసీదులో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో తిరువూరు ఏఎంసీ మాజీ చైర్మన్ మద్దిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు బీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, పట్టణపార్టీ అధ్యక్షుడు ఎన్‌వి.కుటుంబరావు, నాయకులు పల్లిపాం లక్ష్మయ్య, గద్దల మల్లయ్య, దస్తగిరి, షేక్ సుభాని(క్లాత్) పాల్గొన్నారు.

పంచాయతీల్లో పంటకుంటల ఏర్పాటు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: అంతర్జాతీయ జల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలో నరేగా ఆధ్వర్యంలో పంటకుంటలను ఏర్పాటు చేశారు. మండలంలోని తెల్లదేవరపల్లి గ్రామంలో సర్పంచి రాయల నాగరాణి అధ్యక్షతన ఈ కుంటను ఏర్పాటు చేయగా, తాతకుంట్ల గ్రామంలో గ్రామ కూటమి పార్టీల నేతలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నరేగా ఏపీవో అనూరాధ, ఎంపీడీవో సిహెచ్.చిన్నరాట్నాలు, స్థానిక నేతలు, నరేగా సిబ్బంది పాల్గొన్నారు.

సంఘటితంగా సమస్యల సాధన

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: సంఘటితంగా సమస్యల సాధనకు కృషి చేయాలని విస్సన్నపేట ఎంపీడీవో సిహెచ్.చిన్న రాట్నాలు అన్నారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయం లో శనివారం సంఘం విస్సన్నపేట యూనిట్ సర్వసభ్య సమావేశం నిర్వహించగా, ఆయన పాల్గొని ప్రసంగించారు. విశ్రాంత ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి సంఘటితంగా కృషి చేయడాన్ని ఆయన అభినందించారు. సంఘం అధ్యక్షుడు ఎన్.సూరిరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.లవకుమార్, పి.పుల్లయ్య, నాయకులు కంకట మోహనరావు, జెటి.రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

భవిష్యత్ తరాలకు నీటి వనరులను రక్షించండి : సుధారాణి

విశాలాంధ్ర-ఘంటసాల: ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాలలో ప్రపంచ నీటి దినోత్సవం నిర్వహించారు. సమన్వయకర్త డా. డి. సుధారాణి మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తు కోసం ఘనీభవించిన నీటి వనరులను రక్షించడం 2025 ప్రపంచ జల దినోత్సవం యొక్క థీమ్ 'హిమానీనదం సంరక్షణ'. హిమానీనదాలు జీవితానికి చాలా కీలకం అన్నారు. కరిగే నీరు త్రాగునీరు, వ్యవసాయం, పరిశ్రమ, స్వచ్ఛమైన శక్తి ఉత్పత్తి ఆరోగ్యకరమైన పర్యావరణ వ్యవస్థలకు అవసరం అన్నారు. శాస్త్రవేత్తలు డా. కే.రేవతి, డా. బి. నవీన్, యశ్వంత్ కుమార్, కృష్ణ వేణి విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచ నీటి దినోత్సవం

విశాలాంధ్ర-కాకుమాను : కొండబాలవారి పాలెం గ్రామంలో ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా శనివారం ఎంపీడీఓ యుగకీర్తి రైతు గేరా శివనాగేశ్వరరావు పొలంలో ఫామ్ పాండ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. రైతులందరూ పొలాలలో ఫామ్ పాండ్లను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. గ్రామ సర్పంచ్ పెద్ది లక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ది రవీంద్రబాబు, ఏపీఓ సింగారావు, ఉపాధి హామీ సిబ్బంది, రైతులు, రైతు కూలీలు పాల్గొన్నారు.

తిరునాళ్ల కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-కాకుమాను : మండల పరిధిలోని కొండపాటూరు గ్రామంలో వేంచేసి ఉన్న స్వయంభు శ్రీ పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్ల ఏప్రిల్ 22వ తేదిన నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ సురేష్ బాబు శనివారం తెలిపారు. తిరునాళ్ల ఏర్పాట్లకు 11 మంది గ్రామపెద్దలతో కమిటీ ఏర్పాటు చేస్తూ ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

నిర్మలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-మంగళగిరి : ఆత్మకూరులోని నిర్మల ఫార్మసీ కళాశాలలో శుక్రవారం ప్రాంగ ణ ఎంపికలు నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ బి.సామూల రెడ్డి తెలిపారు. దివిస్ లేబరేటరీ వారు క్యాంపస్ ఇంట ర్వ్యూలు నిర్వహించినట్లు ఆయన తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఫార్మసీ కళాశాలల నుంచి 120 మంది విద్యార్థులు ఈ ప్రాంగణ ఎంపికల్లో పాల్గొన్నార న్నారు. నిర్మల ఫార్మసీ కళాశాల కరస్పాండెంట్ సెక్రటరీ సిస్టర్ జి.నిర్మల జ్యోతి మాట్లాడుతూ ప్రాంగణ ఎంపికలలో ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో దివిస్ లేబరేటరీస్ ప్రతినిధులు రామకృష్ణ, ప్రతాప్, కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎం.ప్రశాంతి, సమన్వయకర్తలు వి.జోజి బాబు, సిహెచ్ భార్గవ్ గోపి తదితరులు పాల్గొన్నారు.

తల్లికి వందనం అమలు చేయాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : ఎన్నికలకు ముందుగా కూటమి పార్టీలు తల్లికి వందనం పేరుతో ప్రకటించిన పథకాన్ని అమలులోకి తేవాలని ఐద్వా రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. ఐద్వా రాష్ట్ర కమిటీ సమావేశం వడ్డేశ్వరం లోని ఐద్వా రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షురాలు బి.ప్రభావతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ ఇంటిలో ఒకరు కాదు, ఎంతమంది విద్యార్థులుంటే అంతమందికి తల్లికి వందనం అమలు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం వచ్చే జూన్ మాసంలో అమలు చేస్తామని చెప్పటం అన్యాయమని అన్నారు. తల్లికి వందనం పథకానికి రూ.5,387 కోట్లు ప్రకటించి ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదన్నారు. గత సంవత్సరం బకాయిలు కూడా తీర్చే విధంగా బడ్జెట్‌లో నిధులు పెంచి తల్లికి వందనం పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

1 నుంచి వేసవి శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-తాడేపల్లి : దాదాపు సంవత్సర కాలంగా పుస్తకాలతో కుస్తి పట్టి పరీక్షలు రాసి అలసిపోయిన విద్యార్థులకు ఆటవిడుపుగా ఉండేందుకు, వారిలో అంతర్లీనంగా దాగి ఒక సృజనాత్మకత శక్తిని వెలికితీయాలనే ముఖ్య ఉద్దేశ్యంతో నగరానికి చెందిన కాప్ని ఆర్ట్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 1 నుంచి మే 31 వరకు ప్రత్యేక వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆర్ట్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ ఎస్.ఎల్.కాంత్ శనివారం ప్రెస్ క్లబ్‌లో తెలిపారు.

గత ప్రభుత్వంలో నష్టపోయిన డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర-మంగళగిరి : 1998 డీఎస్సీలో నష్టపోయిన అభ్యర్థులకు గత వైసీపీ ప్రభుత్వం 2023లో ఓపెన్ మెరిట్‌లో ఉద్యోగాలు ఇవ్వడం వల్ల మరోసారి నష్టపోయిన బీసీ, ఎస్సీ, వికలాంగులు, మహిళా అభ్యర్థులకు న్యాయం చేయాలని 1998 డిఎస్సీ మిగిలిన అభ్యర్థుల ఆంధ్రప్రదేశ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళగిరి పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ 1998 డీఎస్సీలో ఓసీలకు 50 మార్కులు, బీసీలకు 45, ఎస్సీలకు 40 మార్కులను కటాఫ్‌గా నిర్ణయించి ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చారని, కానీ ఆయా క్యాటగిరీలలో తగినంత మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు అర్హత సాధించలేకపోవడం వల్ల 5 మార్కులు తగ్గించి ఇంటర్వ్యూలకు పిలిచారని వారు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం 2023 ఏప్రిల్‌లో ఓపెన్ మెరిట్ ప్రాతిపదికగా 1998 డిఎస్సీ వారికి ఎంటీఎస్ పద్ధతిలో ఉద్యోగాలు ఇవ్వడం వల్ల పలు జిల్లాలకు చెందిన బీసీ, ఎస్సీ, వికలాంగులు, మహిళా అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. ఆనాడు యువగళం పాదయాత్రలో నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లగా తాము అధికారంలోకి రాగానే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఉన్నారని వారు తెలిపారు. ఆయన స్పందించి 8 జిల్లాలకు సంబంధించి నష్టపోయిన డీఎస్సీ అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించి రెండు వేల కుటుంబాలను కాపాడాలని కోరారు. ఓబీసీ జాతీయ అధ్యక్షుడు వరప్రసాద్, 98 డీఎస్సీ రిమైనింగ్ క్యాండిడేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జగ్గయ్య, సుహాసిని, భైరవకోన శ్రీనివాసులు, మీరావలి, చంద్రయ్య, గోవిందరావు, మధుసూదనరావు, జయరామయ్య, కుమార్ పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన భవాని

విశాలాంధ్ర-తాడేపల్లి : ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యమిస్తున్న కూటమి ప్రభుత్వం మండే ఎండలలో దాహార్తుల దప్పికను తీర్చేందుకు మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు స్వచ్ఛందంగా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తోందని జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ మంజు భవాని తెలిపారు. తాడేపల్లిలో మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు టీడీపీ ఆధ్వర్యంలో పోలకంపాడులో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం మంజు భవాని ప్రారంభించి, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు మరింత ఉపయోగపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వేసవిలో ఆటో, రిక్షా కార్మికులు, ఇతర ప్రాంతాల నుంచి పనులపై వచ్చే వారు తాగునీటికి ఇబ్బందులుపడకుండా చలివేంద్రాలు దోహదపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా అంజనాద్రి డోర్స్ అధినేత లంక వంశీ రెడ్డి మాట్లాడుతూ వేసవి కాలంలో చలివేంద్రాలు బాటసారులకు ఎంతో దోహదపడతాయన్నారు. డాక్టర్ బి.దుర్గా ప్రసాద్, సూరి రాఘవేంద్రరావు, తోట వంశీ, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

కళ్లు, అవయవ, దేహదానంపై విస్తృత ప్రచారం అవసరం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : వర్తమాన సమాజంలో రక్తదానంపై కొంత ప్రజల్లో అవగాహన ఉన్నప్పటికీ కళ్ళు, అవయవ, దేహదానంపై ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు విస్తృత ప్రచారం కల్పించాలని సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ తాత సేవ కుమార్ అన్నారు. ప్రజా ఆలోచన వేదిక ఆధ్వర్యంలో స్థానిక బ్రాడీపేట ఎస్‌హెచ్‌ఓ సమావేశ మందిరంలో కళ్ళు, అవయవ, దేహదానం ఆవశ్యకతపై వివిధ స్వచ్ఛంద సంస్థలు, ప్రజలతో అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ సేవ కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశాలలో ఈ అంశంపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉన్నారన్నారు. సీనియర్ సిటిజన్స్ సర్వీస్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు బి.కైలాస్ నాథ్ మాట్లాడుతూ మరణా నంతరం కళ్లదానం ద్వారా పది మందికి చూపు తెప్పించవచ్చన్నారు. స్వచ్ఛంద సేవకుడు వల్లూరి సదా శివరావు మాట్లాడుతూ అవయవ దానంపై అన్ని విద్యాసంస్థల్లో, బహిరంగ వేదికల ద్వారా పూర్తి స్థాయిలో చైతన్యం కలిగించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కళ్ళు, దేహ, అవయవదానం ఆవశ్యకతపై ప్రజా గాయకుడు షేక్ సైదా స్వయంగా వ్రాసి ఆలపించిన పాటకు మంచి స్పందన లభించింది. ఇటీవల శంకర నేత్రాలయానికి తన భార్య జానకి మరణానంతరం నేత్రాలను దానం చేసిన చింతలపాటి శంకర శాస్త్రికి చిరు సత్కారం చేశారు. ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు మేడూరి రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కందిమళ్ళ శివప్రసాద్, టీవీ కృష్ణమూర్తి, సాగర్, హనుమ ప్రసాద్, మండవ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

సిబార్ ఆధ్వర్యంలో జాతీయ దంత వైద్య సదస్సు

విశాలాంధ్ర-పెదకాకాని : డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఓరల్ మెడిసిన్, సిబార్ దంత వైద్య కళాశాల, గుంటూరు ఆధ్వర్యంలో విజయవాడలోని వెన్యూ కన్వెన్షన్ సెంటర్‌లో జాతీయ ట్రిపుల్ ఓ కాన్ఫరెన్స్ శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ టి.కృష్ణ బాబు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ముఖ్యఅతిథిగా విచ్చేసి కాన్ఫరెన్స్‌ను ప్రారంభించారు. అంతర్జాతీయ ఓరల్ రథాలజీ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ కె.రంగనాథన్ గౌరవ అతిథిగా విచ్చేసి అభినందనలు తెలియజేశారు. ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ రవికిరణ్ ఉపన్యాసం చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ టి.కృష్ణ బాబు మాట్లాడుతూ సిబార్ దంత వైద్య కళాశాల వారు జాతీయ కాన్ఫరెన్స్‌ను ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహిస్తున్నందుకు అభినందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఓరల్ మెడిసిన్, ఓరల్ రథాలజీ, ఓరల్ సర్జరీ డిపార్ట్‌మెంట్ సంయుక్తంగా క్యాన్సర్ నివారణలో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేశం నలుమూలల నుంచి 500 వరకు ఓరల్ మెడిసిన్, ఓరల్ రథాలజీ, ఓరల్ సర్జరీ, నిపుణులు, పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులు పాల్గొన్నారు. ఓరల్ క్యాన్సర్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, ఓరల్ మెడిసన్, రేడియాలజీ, ఓరల్ సర్జరీ రంగాలకు చెందిన ప్రముఖ వైద్యులు, శాస్త్రవేత్తలు వక్తలుగా విచ్చేసి వారి అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ అకాడమీ ఆఫ్ ఓరల్ మెడి సిన్, రేడియాలజీ అధ్యక్షులు డాక్టర్ రమేష్, కార్యదర్శి డాక్టర్ శివప్రసాద్, ట్రెజరర్ డాక్టర్ అవినాష్ తేజస్వి, ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ రవికిరణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సమత, ట్రెజరర్ డాక్టర్ మోజెష్, డాక్టర్ నాయక్, సిబార్ దంత వైద్య కళాశాల డీన్ డాక్టర్ ఎల్.కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కేఎల్‌యూలో సినీఫిలియా పోస్టర్ విడుదల

విశాలాంధ్ర-తాడేపల్లి : చలనచిత్ర నిర్మాణ కళను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా ఔత్సాహిక చిత్ర నిర్మాతలకు వేదికను అందించేందుకు కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలోని లలిత కళా విభాగం ఆధ్వర్యంలో సినీఫిలియా 2025 అనే పేరుతో ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ అధికారిక పోస్టర్‌ను శనివారం ఘనంగా ఆవిష్కరించారు. వర్సిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ జి.పార్థసారథివర్మ మాట్లాడుతూ సినీఫిలియా 2025 పేరుతో జరుగనున్న జాతీయ స్థాయి లఘు చిత్రాల పోటీలలో తమ సినిమా ప్రతిభను ప్రదర్శించడానికి సృజనాత్మకంతో కూడిన చిత్ర పరిశ్రమ నిపుణులు, యువ చిత్ర నిర్మాతలను ఒకచోట చేర్చే గొప్ప ఉత్సవంగా ఉంటుందని అన్నారు. వర్సిటీ వైస్ చాన్స్‌లర్లు డాక్టర్ కె.రాజశేఖర్‌రావు, డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎంహెచ్ఎస్, అంతర్జాతీయ సంబంధాల డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, విద్యార్థుల ప్రోగ్రెషన్, స్కిల్ డెవలప్‌మెంట్ డాక్టర్ ఏ.శ్రీనాథ్, లలిత కళ విభాగాధిపతి సుభాష్ యలవర్తి తదితరులు పాల్గొన్నారు.

29న జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 29న ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్నట్లు జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ జ్యోతి బసు ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లా ప్రజా పరిషత్ మీటింగ్ హాల్లో జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెని క్రిస్టినా అధ్యక్షతన జరిగే జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఉమ్మడి గుంటూరు జిల్లాకు సంబంధించి కేంద్ర మంత్రి, రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, జిల్లా కలెక్టర్లు శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు.

హిందూ ఫార్మశీలో 'క్యాంపస్ ఇంటర్వ్యూల'కు విశేష స్పందన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అమరావతి రోడ్డులో ఉన్న హిందూ ఫార్మశి కళాశాలలో శనివారం భారతీయ బహుళ జాతి ఔషధ తయారీ సంస్థ దివిస్ లాబొరేటరీస్ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలకు వివిధ కళాశాలల నుంచి 150 మంది విద్యార్థులు హాజరైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం తెలిపారు. ఈ సందర్భంగా దివిస్ లాబొరేటరీస్ హెచ్ఆర్‌డీ ప్రతినిధులు కె.రామకృష్ణ, కె.ప్రతాప్ రాయుడుల పర్యవేక్షణలో విద్యార్థులకు వ్రాత పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలో 50 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. వారందరికీ దివిస్ లాబొరేటరీస్ మేనేజ్‌మెంట్ నెలరోజుల్లో జాబ్ ఆఫర్ పంపనున్నట్లు హెచ్ఆర్‌డీ మేనేజర్ పేర్కొన్నారు. అనంతరం కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావులు పాల్గొని ఎంపికైన 50 మంది విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ పి.సీతారామయ్య, డాక్టర్ ఎ.ప్రత్యూష, ప్లేస్‌మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ డి. బ్రహ్మ శ్రీనివాసరావు, సభ్యులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర- అమరావతి: మండలంలోని నెమలికల్లు గ్రామంలో శనివారం మాజీ ముఖ్య మంత్రి ఎన్.టి. రామారావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పెమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు, యార్లగడ్డ వెంకట్రావు , వెనిగండ్ల రాము, మద్దులూరి మాలకొండయ్య టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి , తెలంగాణ మాజీ టీడీపీ జనరల్ సెక్రటరీ బక్కని నర్సింహులు పాల్గొన్నారు. అనంతరం భారీ ర్యాలీతో ఎన్టీ రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు.

గీతమ్స్‌లో గ్రాడ్యుయేషన్ డే

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక నరసరావుపేట రోడ్డులోని గంగినేని ఫంక్షన్ హాల్‌లో గీతమ్స్ విద్యాసంస్థల వారి గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, ఏ. జీ. పి. ముప్పాళ్ళ జ్ఞానేశ్వరరావు, మున్సిపల్ స్టాండింగ్ కమిటీ కౌన్సిలర్ నక్క రమణారావు, పివి సురేష్ బాబు హాజరయ్యారు. చిన్నారులకు సర్టిఫికెట్ల ప్రధానోత్సవం చేసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులు క్రమశిక్షణతో చదువుకొని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆశీర్వదించారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. డైరెక్టర్లు నారాయణ రమేష్, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సాఫ్ట్ బాల్‌లో పవన్‌కు బంగారు పతకం

విశాలాంధ్ర-వినుకొండ : ధనలక్ష్మి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో ఎం.పి.ఈడి 2 వ సంవత్సరం -చదువుతున్న విద్యార్థి జి. పవన్. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వారు ఆర్.వి.ఆర్ జెసి ఇంజనీరింగ్ కళాశాలలో చౌడవరంలో మార్చి 18 నుంచి 20వరకు టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టర్నమెంట్‌లో నాగార్జున యూని వర్సిటీ క్రింద ఉన్న అన్ని, డిగ్రి, పీజీ, కళాశాలలు పాల్గొన్నారు. ఇందులో ధనలక్ష్మి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ వారు ఈ టోర్నమెంట్ లో బంగారు పతకం సాధించారు. ఈ కాలేజి టీం నుండి వినుకొండ కు చెందిన విద్యార్థి జి. పవన్ ఈ టీమ్‌కు కెప్టెన్‌గా వ్యవహరించి బంగారు పతకాన్ని సాధించారు.

పంగులూరి ఆంజనేయుడు మృతి



విశాలాంధ్ర-నరసరావుపేట: పట్టణంలో సీనియర్ న్యాయవాది, నరసరావుపేట బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, 13వ వాదనపు జిల్లా కోర్టు మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పంగులూరి ఆంజనేయులు చౌదరి శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. స్థానిక వివేకానంద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో తుది శ్వాస విడిచారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర- దుర్గి: ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మండల గృహ నిర్మాణ శాఖ ఏఈ చింతపల్లి ఇస్సేరు రాణి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం అందజేసే రూ. 1,80,000తో పాటు పిఎంవై 2.0 లో ధరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులలో ఎస్టీ విభాగము వారికి రూ. 75,000, చెంచులకు రూ. 1,00,000 , ఎస్సీ, బీసీ విభాగము వారికి రూ. 50,000 రూపాయలు ఆదనంగా ఆర్థిక సాయం చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆమె తెలిపారు.

నీటి కుంటలకు భూమి పూజ

విశాలాంధ్ర- కారంపూడి : ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా శనివారం కారంపూడి మండలం కారంపూడి గ్రామపంచాయతీలో సేద్యపు నీటి కుంటకు భూమి పూజ చేసి ప్రారంభిచారు. ఈ కార్యక్రమములో కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఉద్యమాన్ని పోలీసులతో
అణచాలనుకోవడం అమానుషం

వామపక్షపార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) గ్యారంటీకి చట్టబద్ధత కల్పించాలని పంజాబ్ సరిహద్దు శంభు, ఖనౌరి ప్రాంతాల్లో సంవత్సరం నుంచి ఏకబిగిన ఆందోళన చేస్తున్న రైతు శిబిరాలను పంజాబ్ పోలీసులు బలప్రయోగంతో తొలగించడం దారుణమని వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా సీపీఐ, సీపీఎం, నల్లమడ రైతు సంఘం, ఏఐటీయూసీ, సీఐటీయూ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఎన్ఆర్టీ సెంటర్‌లో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్ర బృందంతో చర్చల సమయంలో చేపట్టిన ఈ అణచివేత చర్యతో రైతుల, రైతు ఉద్యమాల పట్ల మోదీ ప్రభుత్వ కర్కశ వైఖరి మరోసారి వెల్లడైంద

న్నారు.. రైతులు తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న గుడారాలు, ట్రాలీలు, నిర్మాణాలను పోలీసులు జేసీబీలతో నేలమట్టం చేసి ఆందోళనకారులను చెల్లాచెదురు చేసి భయోత్పాతాన్ని సృష్టించటం అమానుషమన్నారు. నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా సాగిన వీరోచిత రైతు పోరాటం ఒక్క మోదీ ప్రభుత్వానికే పరిమితం కాదని, ప్రభుత్వం మద్దతిస్తున్న, ప్రభుత్వానికి మద్దతిస్తున్న కార్పొరేట్లకు, కార్పొరేట్ అనుకూల విధానాలను సవాల్ చేసిందన్నారు. దేశవ్యాప్తంగా రైతులు చేస్తున్న పోరాటాలను ఏ మాత్రం పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం మొండిగా వెళ్తే తీవ్రపరిణామాలు తప్పవని హెచ్చరించారు. రైతు పండించే పంటలకు మద్దతు ధర ఇవ్వాలని కోరారు. ఎం.ఎస్ స్వామినాథన్ సిఫార్స్‌ను అమలు చేయాలన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంగా అమలు చేసి వేతనం, పని దినాలు పెంచాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలు తగ్గించాలని, నిరుద్యోగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. నల్లమల రైతు సంఘం కన్వీనర్ డాక్టర్ కొల్లా రాజమోహనరావు, సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి తాళ్లూరు బాబురావు, సీఐటీయూ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు, ఏఐటియుసి ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల,నాయకులు మూసాబోయిన వెంకటేశ్వర్లు,బొంత నాగేశ్వరరావు,సిపిఎం నాయకులు, సాతులూరు బాబురావు పాల్గొన్నారు.

షరీఫ్ కుటుంబానికి రూ.2లక్షల చెక్కు అందజేత

విశాలాంధ్ర-పెదకూరపాడు: టీడీపీ సభ్యత్వం కలిగిన కార్యకర్త కుటుంబానికి పార్టీ అండ ఉంటుందని శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ అన్నారు. పెదకూరపాడు గ్రామానికి చెందిన షేక్ ఖాసిం షరీఫ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మృతునికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉండడంతో టిడిపి ద్వారా రెండు లక్షల రూపాయల చెక్కును మృతుని భార్య కరీమున్‌కి శనివారం క్యాంపు కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమం కోసం పని చేస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని వారికి అండగా నిలిచేందుకు బీమా సౌకర్యాన్ని కల్పించినట్టు తెలిపారు. ప్రతి కార్యకర్తకు అండగా నిలిచి వారి అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి షేక్ మంతాజ్,కరిముల్లా, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అర్తిమళ్ల రమేష్,క్లస్టర్ ఇంచార్జ్ షేక్ అజిముల్లా,మైనార్టీ నాయకులు షేక్ మస్తాన్ షరీఫ్, మక్కిన సాగర్,షేక్ దిలీప్, షేక్ మలాట్ రఫీ,జాని తదితరులు ఉన్నారు.

కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-రొంపిచర్ల: సంతగుడిపాడులో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం విద్యార్థినిలకు కెరీర్ గైడెన్స్, మెంటల్ హెల్త్ పై అవగాహన సదస్సు జరిగింది. సైకాలజిస్ట్ అండ్ కౌన్సిలర్ రావలి శాంతి వర్ధన్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, ఆ దిశగా కెరీర్ ప్రారంభించాలని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సాన్నిహిత్యంగా ఉండి వారి సూచనలు పాటించి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. విద్యార్థి దశ నుండి ధైర్యం, మానసిక, ఆత్మస్థైర్యం పెంపొందించుకోవాలని అన్నారు. ప్రిన్సిపాల్ పి.ఎల్.బాలశౌరీలు, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పట్టణంలోని ఏడో వార్డులో కుమ్మరి కాలనీ నందుగల డాక్టర్ మరి చెన్నారెడ్డి మున్సిపల్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవాన్ని శనివారం నిర్వహించారు. . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డు కౌన్సిలర్ చెమిటిగంటి పార్వతీదేవి హాజరయ్యారు, ఆమె మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మున్సిపల్ పాఠశాలలు కూడా ఉన్నత విద్యా లక్ష్యాలను సాధిస్తున్నాయని తెలిపారు. అనంతరం తరగతి వారీగా మొదట ద్వితీయ తృతీయ స్థానాలు పొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందించారు, విద్యార్థులు అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి, విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులకు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులకు భోజన సౌకర్యం కల్పించారు. పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ పి నరేంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే.సుధ ఉపాధ్యాయులు పోటు శ్రీనివాసరావు, ఏ నీలిమ ఎన్ అంజమ్మ, ఎస్ఎంసి సభ్యులు విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జల భద్రతతో భవిత సురక్షితం

విశాలాంధ్ర - రెంటచింతల : మానవాళి మనుగడకు నీరే ప్రాణాధారం కావున జల భద్రతతోనే భవిత సురక్షితమని రెంటచింతల టౌన్ టీడీపీ అధ్యక్షుడు మూలి రాజారెడ్డి అన్నారు. ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకుని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన రైతుల పొలాల్లో సేద్యపు నీటి కుంటల(ఫామ్ పాండ్స్) నిర్మాణాల కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు బోయ నాగిరెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ క్రమంలో ఉపాధి కూలీలతో కలిసి గడ్డపార పట్టి గుంత తవ్వి సేద్యపు గుంత పనులు ప్రారంభించి ఆయన మాట్లాడారు. నీటిని సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. నీటి నిల్వ కోసం వర్షాలు రాగానే పంట కుంటలు నిండేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు చేపట్టిందన్నారు. ఉపాధి హామీ కింద సొంత గ్రామాల్లోనే పనులు కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. కుంటల చుట్టూ అరటి, నిమ్మ, దానిమ్మ వంటి మొక్కలు పెంచితే రైతులకు దీర్ఘకాలిక ఆదాయం ఉంటుందన్నారు. నీటి ప్రాముఖ్యత, సరఫరా, పరిరక్షణ అవసరాన్ని గుర్తించి జలభద్రతకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో అజయ్ చంద్రకుమార్, మారాసు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

పొలాల్లో నీటి కుంటల నిర్మాణం

విశాలాంధ్ర - దాచేపల్లి : ప్రపంచ జల దినోత్సవంలో భాగంగా జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ మండలంలోని అన్ని గ్రామాల్లో నాయకులు, అధికారులు శనివారం పొలాల్లో సేద్యపు నీటి కుంటల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. తాగునీటి ప్రాధాన్యతా అవసరాలకు అనుగుణంగా పంట పొలాల్లో వీటిని నిర్మిస్తున్నట్లు ఏపీడీ మల్లికార్జునరావు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీఓ పప్పుల రత్నం, టీపీ షేక్ మీరావలీ, పెదగార్లపాడు ఎంపీటీసీ మాజీ సభ్యులు పురంశెట్టి పరంజ్యోతి, కోరే రామారావు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-అమరావతి: శాఖ గ్రంథాలయంలో శనివారం జిల్లా శాఖ గ్రంథాలయ అధికారిని వి.సుబ్బరత్నమ్మ తనిఖీ నిర్వహించారు. గ్రంథాలయంలో ఉన్న వివిధ రికార్డులను తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమరావతి సెస్ బకాయిల గురించి గ్రంథాలయ ఇన్చార్జి ఎం వెంకాయమ్మ ను అడిగి తెలుసుకున్నారు. అమరావతి పెండింగ్ లో ఉన్న సెస్ బకాయిల గురించి ఈవో పి ఆర్ డి దృష్టికి తీసుకెళ్లి అమరావతి బకాయిలను త్వరగా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేయాలని వెంకాయమ్మ ను కోరారు

క్రీడలతో మానసిక, శారీరక ఆరోగ్యం

విశాలాంధ్ర-ఈపూరు: విద్యార్థులు మానసికంగా, ఉత్సాహంగా గడపాలంటే క్రీడలు ఎంతో అవసరమని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాలలో బీపీఈడి ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న ఎస్కే హాయిమ్, ఎం ప్రేమ్ కుమార్ చోడవరంలోని ఆర్వి ఆర్‌జెసి ఇంజనీరింగ్ కళాశాల నందు ఈనెల 20, 21వ తేదీల్లో జరిగిన అంతర్ కళాశాల బేస్బాల్ పోటీలలో పాల్గొని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ జట్టుకు ఎంపికయ్యారని ఈనెల చివరి వారంలో చండీగర్లోని పంజాబ్ యూనివర్సిటీ నందు జరిగే అంతర్ విశ్వవిద్యాలయ పోటీలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ జట్టుకు ప్రాతినిధ్యం వహించుచున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ యువత వ్యసనాలకు దూరంగా ఉండి, మంచి మార్గంలో నడవాలని, ఆటలు ఆడటం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందుతుందని, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ బాగా చదవాలన్నారు. అనంతరం కళాశాల విద్యార్థులను కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ మెదరమెట్ల రామ శేషగిరిరావు, అధ్యాపకులు ఆర్ బలరాం నాయక్, సిహెచ్ అరవింద్, ఎం.దాసు, కె.వంశీ, చైతన్య అభినందించారు.

సేద్యపు నీటికుంటలు ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-నూజెండ్ల: ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో సేద్యపు నీటి కుంటలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరు ఉమాదేవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్డా రామయ్య,ఏపీఓ ఆంజనేయరాజు, గ్రామ పెద్దలు లగడపాటి సూరి, టెక్నికల్ అసిస్టెంట్స్ భాస్కర్ రెడ్డి, సతీష్ ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

రక్షిత మంచినీటి ప్రాజెక్టుకు మంత్రి ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-తెనాలి : పట్టణంలో మంచినీటి సౌకర్యం కోసం పౌరసరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం రక్షిత మంచినీటి ప్రాజెక్టును అధికారులతో, ఉద్యోగస్తులతో కలసి పరిశీలించారు. అక్కడ పరిస్థితులను తెలుసు కున్నారు. తెనాలి ప్రజలకు మంచినీరు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహిస్తున్నారన్నారు. కొన్ని సందర్భాలలో 6 నెలల నుండి కూడా పైపులైన్లు లీకులు అలాగే ఉన్నా ఎవ్వరూ పట్టించుకోవడంలేదనే ఆరోప ణలు ఉన్నాయి. రక్షిత మంచినీటి సరఫరా కేంద్రాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మంచినీరు అందించే ప్రాంతం ప్రస్తుతం మురికినీరుతో కలుషితమైందని, ఇంజనీరింగ్ పరికరాలు కనపడటం లేదని, నాణ్యత పరిశీలించే ఉద్యోగులు లేకపోవడంతో మంత్రి నాదెండ్ల మనోహర్ అవాక్కయ్యారు. రక్షిత మంచినీటి ప్రాజెక్టును రక్షించడానికి ఆయన రంగంలోకి దిగారు. ఉద్యోగస్తులు అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి పరిస్థితులు ఏర్పడితే సహించేది లేదని మండిపడ్డారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి: ఎంపీపీ

విశాలాంధ్ర-పెదకూరపాడు: అధికారులు సమన్వయం తో పని చేస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య అన్నారు. శనివారం నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశంలో పొందుపరిచిన ఏడు అంశాలపై చర్చించారు. బలుసుపాడు గ్రామంలో త్రీఫేస్ వైరు ఏర్పాటుకు ఎలక్ట్రికల్ సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎంపీడీవో రామకృష్ణ ఎంపీటీసీలు, అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

ప్రజా సహకారం, భాగస్వామ్యంతో
క్లీన్-గ్రీన్ గుంటూరు: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వ స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర నినాదం స్ఫూర్తితో అక్టోబర్ 2 నాటికి క్లీన్-గ్రీన్ గుంటూరు సాధనకు ప్రజల సహకారం, భాగస్వామ్యంతో కృషి చేస్తామని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో రూఫ్ గార్డెనింగ్, హోం కంపోస్ట్ తయారీపై అవగాహన సదస్సు శనివారం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నేతృత్వంలో ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ ఆధారిత నినాదాలతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఇదే స్ఫూర్తితో గుంటూరు నగరంలో అక్టోబర్ 2 నాటికి పచ్చదనం పెంపే లక్ష్యంగా కృషి చేస్తామన్నారు. ఇందులో భాగం గా గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో హోం కంపోస్ట్ తయారీ తద్వారా కిచెన్, రూఫ్ గార్డెన్లను ప్రోత్సహిస్తామన్నారు. ఉద్యా నవన శాఖ డీడీ రవీంద్రబాబు మాట్లాడుతూ రసాయనాలు, పురుగు మందులు విని యోగించకుండా పండించే పంటలకు ఉద్యానవన శాఖ ప్రోత్సాహం అంది స్తుందన్నారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టే కిచెన్, రూఫ్ గార్డెన్ల ఏర్పాటుకు ఉద్యానవన శాఖ నుంచి తగిన సహకారం అందిస్తామ న్నారు. తొలుత ప్రపంచ నీటి దినో త్సవం సందర్భంగా నీటి సద్వినియో గంపై ఐటీసీ ఎంఎస్‌కే రూపొందిం చిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం గార్డెనింగ్, కంపోస్ట్ తయారీపై పలువురు నిపుణులు, నిర్వాహకులు అవగాహన కలిగిం చారు. కార్యక్రమంలో ఏడిహెచ్ శ్రీనివాసరావు, ఉపా సెల్ పీడ రామారావు, గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ ఎకాలజీ ప్రొటెక్షన్ సర్వీసెస్ ఫౌండర్ చెలికాని సీతారామయ్య, ప్రభుత్వ మహిళా కాలేజీ బోటనీ హెచ్ఓడి సంతోషి కుమారి, గ్రీన్ కార్పొరేషన్ కన్సల్టెంట్ శివప్రసాద్, మిద్దె తోటల గ్రూప్ అడ్మిన్ కృష్ణకుమారి, ఐటీసీ ఎంఎస్‌కే నారాయణ, గ్రీన్ కోర్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక నల్లచెరువులో రూ.2.14 కోట్ల పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి, ఇన్చార్జి మేయర్ షేక్ సజీలాలు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులు చేపట్టబోయే నల్లచెరువు 18,19, 21వ లైన్లలో స్వయంగా పర్యటించి ప్రజలను స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ మేయర్ సజీల, నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారి, షేక్ రబ్బానీ, తన్నీరు కృష్ణ, సయ్యద్ ఆదంసా తదితరులు పాల్గొన్నారు. అనంతరం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవి ప్రజలు, టీడీపీ కార్యకర్తల నుండి అర్జీలు స్వీకరించి, వాటిని పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు

సర్వేతో పేదల ఆర్థిక పురోగతి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: కుటుంబ సాధికార సర్వేతో పేద ప్రజల జీవన ఆర్థిక పురోగతి సాధ్యమవు తుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. కుటుంబ సాధికార సర్వేలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములు చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని స్పష్టం చేశారు. శనివారం స్థానిక తూర్పు ఎమ్మెల్యే కార్యా లయంలో క్లస్టర్ ఇన్ చార్జులు, బూత్ లెవెల్ అధికార లతో ఆయన ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అధికారులు పారదర్శకంగా నిర్వహించాలన్నారు.

వాస్తవాలు మాట్లాడం తగదు: మర్రి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: వైఎస్ కుటుంబం తనను మోసం చేసిందని తాను అనలేదని, అనని విషయాన్ని అన్నట్లు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి విడదల రజిని చెప్పడం సరికాదని ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ విమర్శించారు. పట్టణంలోని ఆయన నివాసంలో శనివారం మాట్లాడుతూ డాక్టర్ వైఎస్సార్‌తో 1978 నుంచి తమ మామ మాజీ ఎమ్మెల్యే సోమేపల్లి సాంబ య్యతో ఉన్న సాన్నిహిత్యం, వైఎస్సార్ జీవించి ఉన్నంత కాలం కొనసాగిందన్నారు. ఆ అనుబంధంతోనే డాక్టర్ వైఎస్సార్ తనయుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి స్థాపించిన పార్టీలోకి రావడం జరిగిందన్నారు. 2004 రాజకీయ పరిణామాలు మాజీ మంత్రి విడదల రజినికి ఏమి తెలుసని మాట్లాడారని, అలాంటి విషయాలు తెలు సుకొని మాట్లాడితే బాగుంటుందన్నారు. ఊహించిన పదవులు రాలేదని వైసీపీని వీడినట్లు రజని మాట్లాడటం సరికాదని, తాను ఈ పదవి కావాలి అని ఏనాడు ఊహిం చలేదన్నారు. 2019లో తనకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వనం దుకు బదులుగా ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రిని చేస్తామన్న హామీ అమలు చేయలేదని మాత్రమే చెప్పానన్నారు.

కృష్ణబాబును కలిసిన ఏపీ ఎంసీపీ నాయకులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్ మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్/కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ (ఏపీ ఎంసీపీ)అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నిరంజన్, గుంటూరు జిల్లా సెక్రటరీ పల్లపాటి లింగరాజు వెలగపూడిలోని సచివాల యం నందు వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబును శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మూడేళ్లగా జీతభత్యాలలో జరుగుతున్న జాప్యం గురించి..వేతన సవరణ.. రెగ్యులర్ అంశం, బదిలీలు మరియు హెల్త్ పాలసీ, క్లినిక్ అద్దె బకాయిలు చెల్లింపు తదితర ఆర్థిక సమ స్యలను కృష్ణబాబు దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాలుపై రివ్యూ తీసుకుని త్వరితగతిన చేయాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. స్పందించిన కృష్ణబాబు వీలైనంత త్వరగా చేస్తానని హామీ ఇచ్చారు. కృష్ణబాబును కలిసిన వారిలో అసోసియేషన్ కో-ఆర్డినేటర్ వినోద్ నాయక్ తదితరులు ఉన్నారు.

అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను రాజ్యసభలో అవమానించిన అమిత్ షాను కేంద్ర మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ పాలక్ వర్మ డిమాండ్ చేశారు. గుంటూరు కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ ఎ.భార్గవ్ తేజకు శనివారం వినతిపత్రం అందజేశారు. తొలుత జై బాబూజీ జై భీమ్ జై సంవిధన్‌లో భాగంగా గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయానికి శనివారం విచ్చేసిన పాలక్ వర్మకు పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు చిలక విజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు లింగంశెట్టి ఈశ్వరరావు, షేక్ మస్తాన్ వలి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, కార్యాలయ ఇన్‌చార్జ్ బిళ్ళా సునీల్, ఏపీసీసీ ప్రధాన కార్యదర్శులు గద్దం పాల్ విజయకుమార్, మదన్‌మోహన్ రెడ్డి, డాక్టర్ రాచకొండ జానుబాబు, జి.నాగేశ్వరరావు, డాక్టర్ చందు సాంబ శివుడు, షేక్ సలీం, షేక్ జబీవుల్లా, తోడేటి సందీప్, కట్టా జవహర్, షేక్ కరీం, తిరుమలరావు, షేక్ మహమ్మద్, షేక్ ముస్కాన్, షేక్ గౌస్య, రాధికాజి, బి.నాగేశ్వరరావు, షేక్ ఇంతియాజ్ పాల్గొన్నారు.

నేడు అడిగొప్పల అమ్మవారి తిరునాళ్ళ

విశాలాంధ్ర-దుర్గి: నిదానంపాడులో వేంచేసియున్న మహా శక్తిపీఠం శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి తిరునాళ్ళ(జాతర)మహోత్సవం ఆదివారం అంగరంగవైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు, ఆలయ సహాయ కమీషనర్, కార్యనిర్వాహ ణాధికారి పి.సైదమ్మబాయి తెలిపారు.

దస్తావేజు పోయినది

అన్నంగి వెంకట ప్రకాశరావు, తండ్రి. లేటు నరసింహయ్య అయిన నేను ది.20-09-2000వ సంవత్సరమున గడ్డిపాటి సుబ్బారావు వగైరాల వలన క్రయమును పొంది తెనాలి సబ్ రిజిష్ట్రారు వారి ఆఫీసులో ద.నెం.3752/2000రు గల విక్రయ దస్తావేజును ది.21-03-2025వ తేదీన తెనాలి,బి.బి.రోడ్డులోని జిరాక్స్ షాపు నందు జిరాక్స్ తీసుకొని వచ్చుచుండగా సదరు ఒరిజినల్ దస్తావేజు ఎక్కడో పడిపోయినది. సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల నాకు 7893326786 ఫోన్ నెంబరుకు తెలియజేయగలరు.

ప్రకటన

నా క్లయింటు అనుబవంతి గజవల్లి సుబ్బారావు గారి కుమార్తె లక్ష్మీ మల్లేశ్వరి, డోర్ నెం.29-1274, కొత్తపేట, వినుకొండ టౌన్ మరియు మునిసిపాలిటీ, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వారి యొక్క వివరణ ప్రకారము ఈ క్రింది విధముగా తెలియజేయుచున్నది.

నా క్లయింటు గజవల్లి లక్ష్మీమల్లేశ్వరి గారు ది.25-01-2025న వినుకొండ టౌన్‌లోని తన నివాసము నుండి బజారుకు పనులు నిమిత్తము వచ్చే క్రమములో బ్యాగులో తనకు సంబం ధించిన స్థిరాస్తి యొక్క విక్రయ దస్తావేజు నెం. 8882/2007 మరియు దానికి సంబంధించిన లింకు దస్తావేజులు పోగొట్టుకొనియున్నారు.

సదరు దస్తావేజు ఆస్తి వినుకొండ మునిసిపాలిటి పరిధిలో చేరిన వినుకొండ టౌన్ డి.నెం.346/1లోని య.6-38 సెంట్ల లో పాత డోర్ నెం.29-274, ప్రస్తుతం మునిసిపాలిటి వారి రికార్డుల ప్రకారము అమలులో వున్న క్రొత్త డోర్ నెం.29-1283 దాఖలా చ.గ.54-0లు స్థలములో అందున్న ఆర్.సి.సి. స్లాబు డాబా ఇల్లుకు సంబంధించి, వినుకొండ సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో ది.11-12-2007న విక్రయదస్తావేజు నెం. 8882/2007గా రిజిస్టరు కాబడియున్నది. కావున సదరు దస్తావేజు, దానికి సంబంధించిన లింకు దస్తావేజులు ఎవరికైనా దొరికినచో ఈ క్రింద తెలుపబడిన చిరునామాకు లేదా ఫోన్ నెంబరుకు తెలియజేయగలరు.

జెట్టి తిరుపతిరావు,
న్యాయవాది వినుకొండ, సెల్ : 9440849279

KATURI COLLEGE OF NURSING
Katuri Nagar, Chinnakondrupadu, GUNTUR-522 019.
Email: katuri.nursing@gmail.com
M.Sc(N)-(OBG, CHN only) Management quota seats available for the year 2024-25.
For details Contact :
9121693995,9440261076

దస్తావేజులో పేజీ పోయినది

గుంటూరు సిటీ, ఏటి అగ్రహారం 4వలైను, డోరు నెం. 26-40-114/1రు కాపురస్తులు లేటు గుడికందుల కృష్ణయ్య గారి కుమారుడు గుడికందుల వరప్రసాద్ (సెల్: 9848179177) అను నేను తెలియజేయునది.నా అమ్మమ్మ గారైన రాయపూడి పరదామ గారి పేరిటకు అమరావతి ఎస్.ఆర్.ఓ. నందు రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు నెం.48/1948 నందలి 2వ నెంబర్ పేజీని ది.13-03-2025న నా ఇంటి వద్ద నుండి గుంటూరు జిల్లా కోర్టు వద్దకు జిరాక్సు కోసం టూవీలర్‌పై వెళ్లుచుండగా పోగొట్టు కున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో గానీ ఫోన్‌నెంబర్‌కు గానీ తెలియజేయగలరు.

CHANGE OF SURNAME

I, THIRUMALASETTY SIVARAMA KRISHNA (Old Name), S/o. Tirumalasetty Narasimha Rao, Resident of Door No:25-4-174, 5th Line, Ramanamakshetram, R.Agraharam, Guntur, Guntur District - 522004, Andhra Pradesh. I have changed my surname as TIRUMALASETTY SIVA RAMAKRISHNA (New Name) S/o. Tirumalasetty Narasimha Rao. Hereafter my surname is known as TIRUMALASETTY SIVA RAMAKRISHNA (New Name) S/o. Tirumalasetty Narasimha Rao.

CHANGE OF NAME

I, TIRUMALASETTY NAGA MALLIKA (Old Name), W/o. Tirumalasetty Siva Ramakrishna, Resident of Door No:25-4-174, 5th Line, Ramanamakshetram, R.Agraharam, Guntur, Guntur District - 522004, Andhra Pradesh. I have changed my name as TIRUMALASETTY MALLIKA (New Name) W/o. Tirumalasetty Siva Ramakrishna. Hereafter my name is known as TIRUMALASETTY MALLIKA (New Name) W/o. Tirumalasetty Siva Ramakrishna.

CHANGE OF NAME

I, THIRUMALASETTY JANSY (Old Name), W/o. Tirumalasetty Adinarayana Murthy, Resident of Door No:25-4-174, 5th Line, Ramanamakshetram, R.Agraharam, Guntur, Guntur District - 522004, Andhra Pradesh. I have changed my name as TIRUMALASETTY JHANSI (New Name) W/o. Tirumalasetty Adinarayana Murthy. Hereafter my name is known as TIRUMALASETTY JHANSI (New Name) W/o. Tirumalasetty Adinarayana Murthy.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, తాడికొండ గ్రామం, డోరు నెం. 3-5రు, ప్రస్తుతం: గుంటూరు సిటీ, విద్యానగర్ 3/7వ లైను,శ్రీ సాయి ఎస్టేట్స్, ఫ్లాట్ నెం.101రు కాపురస్తులు లేటు పాలేటి శివ రామకృష్ణయ్య గారి కుమారుడు పాలేటి శివ శంకర ప్రసాద్ (సెల్: 94400 44446) గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది.

నా క్లయింటు పేరిట గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, పొన్నెకల్లు డి.నెం. 78 నందలి య.2-01 సెంట్లు భూమి కలదు. సదరు భూమి నా క్లయింటు పేరిటకు ది.22-05-1968న విక్రయ దస్తావేజు నెం.554/1968 రుగా తాడికొండ సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయంలో రిజిష్టరు కాబడినది. కాగా సదరు ఒరిజినల్ విక్రయ దస్తావేజు నెం. 554/1968 ఒరిజినల్‌ను నా క్లయింటు ఒక కవరులో పెట్టుకుని ది.13-02-2025న లాడ్జిసెంటర్ నుండి అరండల్‌పేట ఏరియాకు జిరాక్సు నిమిత్తం టూవీలర్‌పై వెళ్ళు చుండగా ఎక్కడో పడిపోయినది.

సదరు దస్తావేజు నెం. 554/1968 ఒరిజినల్ ఎవరికైనా దొరికిన యెడల నాకు గానీ, నా క్లయింటుకు గానీ తెలియజేయగలరు. అలాగే సదరాస్తి విషయమై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్న యెడల ఈ ప్రకటన ప్రచురితమైన తేది నుండి 15 రోజులలోగా తెలియజేయగలరు.

సయ్యద్ ఆసిఫ్ అలీ, అడ్వకేట్/నోటరీ,
లాలాపేట, గుంటూరు,సెల్: 9394155522.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, తాడికొండ గ్రామం, డోరు నెం. 3-5రు, ప్రస్తుతం: గుంటూరు సిటీ, విద్యానగర్ 3/7వ లైను, శ్రీ సాయి ఎస్టేట్స్, ఫ్లాట్ నెం. 101రు కాపురస్తులు లేటు పాలేటి శివరామకృష్ణయ్య గారి కుమారుడు పాలేటి శివ శంకర ప్రసాద్ (సెల్: 94400 44446) గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది.

నా క్లయింటు పేరిట గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, పొన్నెకల్లు డి.నెం. 195-సి1, 195-సి3 నందలి య.2-75 సెంట్లు భూమి కలదు. సదరు భూమి నా క్లయింటు పేరిటకు ది.27-07-1991న పార్టిషన్ దస్తావేజు నెం. 964/1991 రుగా తాడికొండ సబ్ రిజిష్ట్రారు వారి కార్యాలయంలో రిజిష్టరు కాబడినది. కాగా సదరు ఒరిజినల్ పార్టిషన్ దస్తావేజు నెం. 964/1991 ఒరిజినల్‌ను నా క్లయింటు ఒక కవరులో పెట్టుకుని ది.13-02-2025న లాడ్జిసెంటర్ నుండి అరండల్‌పేట ఏరియాకు జిరాక్సు నిమిత్తం టూవీలర్‌పై వెళ్ళు చుండగా ఎక్కడో పడిపోయినది.

సదరు దస్తావేజు నెం. 964/1991 ఒరిజినల్ ఎవరికైనా దొరికిన యెడల నాకు గానీ, నా క్లయింటుకు గానీ తెలియజేయగలరు. అలాగే సదరాస్తి విషయమై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్న యెడల ఈ ప్రకటన ప్రచురితమైన తేది నుండి 15 రోజులలోగా తెలియజేయగలరు.

సయ్యద్ ఆసిఫ్ అలీ, అడ్వకేట్/నోటరీ,
లాలాపేట, గుంటూరు,సెల్: 9394155522.

జిల్లాలో ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు: కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు జిల్లాలో ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ప్రతి నెల నాలుగో శనివారం నాడు ప్రత్యేకంగా ఎస్సీ ఎస్టీలకు ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నారు. ఈ నెల నాలుగో శనివారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ అర్జీలను అందించి సమస్యలను తెలియజేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సంబంధిత శాఖలకు ఆయా ఫిర్యాదులను అందజేసి సమస్యలను వెంటనే పరిష్కరించవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో వెనుకబడిన వర్గాలు వారి సమస్యలకోసం ప్రత్యేకం గా చొరవ తీసుకొని ప్రతి నెల నాలుగువ శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్, జిల్లా అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ మేయర్ పదవి జనసేనకు కేటాయించాలి : ఆళ్ల హరి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నగరపాలక సంస్థలో ఏర్పడనున్న పాలక వర్గంలో డిప్యూటీ మేయర్ పదవిని జనసేనకు కేటాయించాలని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. గత పాలక వర్గంలో అన్ని వ్యవస్థలు అవినీతితో కునారిల్లిపోయాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కార్పొరేషన్‌లో కూటమి బలం పెరిగిందన్నారు, ఈ మధ్య జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో ఆరు స్థానాలకు ఆరు స్థానాలూ కూటమి కైవసం చేసుకున్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.

ఎయిమ్స్ వద్ద అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు నిరసన

విశాలాంధ్ర-మంగళగిరి: గత 90 రోజులుగా జీతాల గురించి అడిగిన ఎవరూ పట్టించుకోవడంలేదని ఎయిమ్స్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మంగళగిరి నగర పరిధిలోని ఎయిమ్స్ హాస్పిటల్‌లో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఓపి విభాగం వద్ద నిరసన తెలియజేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ 2019 నుండి ఆర్పిఎఫ్ సంస్థలు ఎయిమ్స్ హాస్పిటల్ లో సేవలందిస్తున్నామని గతంలో రూ.21,900లు జీతం ఇచ్చేవారని, ఎస్ఎంసి అనే కొత్త సంస్థ కాంట్రాక్ట్ తీసుకుని కేంద్ర ప్రభుత్వం వారు నిర్ణయించిన జీతం ఇస్తారని ఆశించిన ఇవ్వడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని వారు వాపోయారు. త్వరలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్ ను కలిసి మా సమస్యలపై వినతి పత్రం అందజేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బల్ల దుర్గ, జి మౌనిక, టి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రోటోకాల్ పాటిస్తూ విధులు నిర్వర్తించాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు: అధికారులు కార్యక్రమాలు చేపట్టేటప్పుడు నాయకులతో ప్రోటోకాల్ నిర్వహిస్తూ విధులు నిర్వహించాలని పెదకూరపాడు గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు కోరారు. మండలం నుంచి ఎన్ని నిధులు వచ్చాయి గ్రామం నుంచి ఏ నిధులు వచ్చాయి ఏమేం పనులు చేపడుతున్నా అనేది స్పష్టంగా సర్పంచ్లకు తెలియజేసి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కోరారు. అధికారులు నాయకులతో సమన్వయంగా పనిచేస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సర్పంచ్ రాజ్ కోరారు.

శంకర్ విలాస్ పై ఓవర్ బ్రిడ్జిపై పెమ్మసానితో

చర్చించిన పౌర సంస్థల ప్రతినిధులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు పట్టణ ప్రజలకు ఉపయోగపడే విధంగా నూతన పై ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం జరగాలని గుంటూరు నగరంలోని పౌర సంస్థల ప్రతినిధులు గుంటూరు పార్లమెంట్ సభ్యులు, కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖరరావుకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం పౌర సంస్థల ప్రతినిధులతో కలిసి డాక్టర్ పెమ్మసానిని వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ పెమ్మసానిని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం శంకర్ విలాస్ పై ఓవర్ నూతన బ్రిడ్జిపై డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టుపై చర్చించారు. గుంటూరు నగర అభివృద్ధికి శంకర్ విలాస్ పై ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం ఎంతగానో తోడ్పడుతుందని వారు పేర్కొన్నారు. అరండల్‌పేట, బ్రాడీపేట 4వ లైన్ బ్రిడ్జి కింద 60 అడుగుల రహదారి, బ్రాడీపేట, అరండల్‌పేట 5వ లైన్ల వద్ద 45 అడుగుల వెడల్పుతో రహదారి నిర్మిస్తామని డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖరరావు హామీ ఇచ్చారు. సర్వీస్ రోడ్లు 25 అడుగుల వెడల్పుతో ఉంటాయని, గవర్నమెంట్ ఆసుపత్రి ఎదురు పిల్లర్ల మధ్య అడ్డుగోడ లేకుండా పూర్తిగా రాకపోకలకు అవకాశం ఉండే విధంగా కృషి చేస్తామన్నారు. డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖరరావుని కలిసిన వారిలో జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు, గుంటూరు జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు యేల్చూరి వెంకటేశ్వర్లు, ప్రోగ్రెసివ్ ఫోరం అధ్యక్షులు పి.మల్లికార్జునరావు, ప్రముఖ విద్యావేత్త, మాస్టర్ మైండ్స్ వ్యవస్థాపకులు ఎంఎస్ఎన్ మోహన్, నేస్తం సహ వ్యవస్థాపకులు టి.ధనుంజయ రెడ్డి, ప్రముఖ ఆర్కిటెక్ట ఇంజనీర్ కుటుంబరావు, ఆర్ అండ్ బి అధికారులు ఉన్నారు.

మహిళ దేనినైనా సాధించగలదు

జెడ్పీ చైర్మన్ హెన్రీ క్రిస్టీనా

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: సమాజంలో కృషి, పట్టుదలతో శిఖర స్థాయికి ఎదిగిన మహిళలు ఉన్నారని, తలుచుకుంటే దేనినైనా సాధించగలదని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ హెన్రీ క్రిస్టీనా అన్నారు. డాక్టర్ రంజన్ బాబు డాక్టర్ స్వర్ణలత దేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమెన్ ఆఫ్ ద ఇయర్ మహిళా సభ స్థానిక సంతోష్ నగర్ ఆర్నాల్డ్ పౌలస్ ఆడిటోరియంలో శనివారం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన హెన్రీ క్రిస్టీనా మాట్లాడుతూ నేటి సమాజంలో లింగ వివక్ష నుండి బయటపడిన మహిళలు దేశ రాజకీయాలలోనూ ప్రధాన పాత్ర పోషిస్తున్నారని, అంతరిక్ష ప్రయాణం చేసి వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ ట్రెజరర్ ఏం సత్యవాణి అధ్యక్షత వహించి ఫౌండేషన్ ఉద్దేశాన్ని వివరించారు. వెడ్స్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ స్వర్ణలత దేవి మాట్లాడుతూ మహిళలు రాణిస్తేనే ఆ దేశం అన్ని రంగాలలో ముందు ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న ఆర్థిక సహకారానికి అభినందనీయమని అన్నారు. మహిళా పారిశ్రామికవేత్త జయశ్రీ మాట్లాడుతూ అవనిలో మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నప్పటికీ అభివృద్ధి చెందవలసిన అవసరం ఇంకా ఉందని, అన్ని రంగాలలో మహిళలకు సరైన స్థానం లభించట్లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఫ్రాంక్ విశ్వనాథ్ తన సందేశంలో దళిత వర్గాలు నిమ్న జాతులు విద్య ద్వారా సామాజిక మార్పు వస్తుందని వివిధ రంగాలలో కృషి చేసిన మహిళా మూర్తులకు అవార్డు ప్రదానం చేసే ప్రోత్సహించటమే ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశమని అన్నారు. ఉమెన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు గ్రహీతలు ఇసరం దానమ్మ, గరికపాటి జయశ్రీ, ఉషారాణి, కత్తిలేనినా, రాణి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరు అమర్నాథ్, జి.రవి, క్రిస్టియన్ ఉమెన్స్ కళాశాల ప్రిన్సిపాల్స్ కె.దీనమ్మ, డి.ప్రశాంతి, కవిత, సరోజిని, ఉష, స్వాతి కెతూర, వకుళ, టాండన్ కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

తిరునాళ్లలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: డీఎస్పీ

విశాలాంధ్ర-దుర్గి: ఆదివారం జరిగే శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి తిరునాళ్లను పురస్కరించుకుని వచ్చే వారందరూ తప్పనిసరిగా పోలీసు వారి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని గురజాల డీఎస్పీ జగదీష్ అన్నారు. తిరునాళ్ళ ఏర్పాట్లను పరిశీలించేందుకు శనివారం ఆయన దేవస్థానం వద్దకు చేరుకుని ఆలయ అధికారులు ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. పార్కింగ్,ట్రాఫిక్, దేవస్థానం లోపల,బయట ప్రదేశాలలో పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. కుంకుమ బండ్లు గ్రామాల నుంచి బయలుదేరి తిరిగి గ్రామంలోకి ప్రవేశించే వరకు ఇద్దరు కానిస్టేబుల్స్ దత్తత తీసుకుంటారని అన్నారు. పార్కింగ్, ఎంట్రీలు ఇబ్బందులు లేకుండా ప్రణాళిక తయారు చేస్తున్నామని, క్యూలైన్లు వద్ద ప్రత్యేకంగా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఇప్పటికే జేబు దొంగలను గుర్తించి అదుపులోకి తీసుకున్నామన్నారు. అడిగొప్పల, ఓబులేశునిపల్లె, దాతలు తిరునాళ్ళ పురస్కరించుకుని 60 కెమెరాలు బహుకరించారని, వాటిని ముఖ్యమైన ప్రదేశాలలో ఏర్పాటు చేస్తామని బందోబస్తు పకడ్బందీగా ఉంటుందని అన్నారు. ఆయన వెంట దుర్గి ఎస్సై సుధీర్ కుమార్ ఉన్నారు.

ఇఫ్తార్ విందు ఎంతో పుణ్యఫలం

విశాలాంధ్ర - దాచేపల్లి : పవిత్ర రంజాన్ మాసంలో కఠిన ఉపవాసాలు ఉంటున్న ముస్లింలకు తోటి ముస్లిం సోదరులు నిత్యం ఉదయం పూట సహేరీ, సాయంత్రం వేళ ఇఫ్తార్ విందు ఇస్తున్నారు. అన్ని మసీదుల పరిధిలో ఉపవాసాలతో ఉన్న ముస్లింలు ఈ సహేరీ, ఇఫ్తార్ కు హాజరవుతున్నారు. ప్రత్యేక నమాజు చేసిన అనంతరం విందు కార్యక్రమం పూర్తి చేసుకొని దాతలకు దువా చేస్తున్నారు. దీనిలో భాగంగానే శనివారం పలువురు దాతలు ముందుకు వచ్చి నడికూడి లోని మక్కా మసీదు, నారాయణపురం రైలు పేటలో ఉన్న మదీనా మసీదులో సయ్యద్ జాన్ పీరా, సయ్యద్ రఫీ, షేక్ పీరా అహమ్మద్ ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం నుంచి పలువురు ఇక్కడకు జీవనోపాధి కోసం వచ్చి వివిధ చిన్నతరహా పరిశ్రమల్లో పనులు చేసుకుంటున్నారు. వారంతా నడికూడిలోని మక్కా మసీదులో సహేరీ విందు ఇచ్చారు. అనంతరం ప్రత్యేక నమాజ్ చేశారు. ఆ తర్వాత రాత్రంతా జాగారం చేశారు. ఈ కార్యక్రమాల్లో మత పెద్దలు సయ్యద్ సైజ్జాన్, షేక్ షబ్బీర్, షేక్ జానీబాషా, సయ్యద్ మస్తాన్ వలీ, షేక్ సిలార్, సయ్యద్ జాకీర్ హుస్సేన్, షేక్ రహీం, శిల్పి సుభానీ, పాప తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేస్తాం: డేగల

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్‌లో ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రీవెన్స్‌కు వచ్చిన అర్జీదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఆయా సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూ ఆక్రమణలు, తప్పుడు రిజిస్ట్రేషన్లపై టీడీపీ గ్రీవెన్స్ కార్యక్రమంలో ఫిర్యాదులు వెల్లువెత్తాయన్నారు. అన్యాయంగా వైసీపీ నాయకులు భూ ఆక్రమణలు చేశారని బాధితులు వాపోయారన్నారు. ఆయా బాధితుల నుంచి అర్జీని స్వీకరించి తమకు తగిన న్యాయం చేసేందుకు కూటమి ప్రభుత్వం ఉందని భరోసా కల్పించినట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు.

ఎడ్ల బల ప్రదర్శన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-తెనాలి : శనివారం ఆలపాటి శివ రామకృష్ణయ్య మెమోరి యల్ ట్రస్టు పేరున ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో తెనాలి మార్కెట్ యార్డులో ఈ నెల 29 నుండి ఏప్రిల్ 4 వరకు జరగనున్న ఏర్పాట్లను వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయం, సాంకేతిక పనిముట్లు, హార్టి కల్చర్ షాప్‌లు, మెడిసిన్, మొక్కలు, పశు ప్రదర్శ ఎగ్జిబిషన్ జరుగుతుందని చెప్పారు. ఎడ్ల బల ప్రదర్శనకి సుమారు వంద ఎద్దు పాల్గొంటాయన్నారు. ఈ కార్యక్రమం పెద్ద పండుగ వాతావరణంలో జరుగుతుందని ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలన్నారు. ఎంపీలు, ఎంఎల్ఎలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, ప్రముఖులు పాల్గొంటారని చెప్పారు.

నేడు ఎస్టీయూ ఆధ్వర్యంలో 'ఆలపాటి' విజయోత్సవ సభ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అత్యధిక మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పరిధిలోని(గుంటూరు, పల్నాడు, బాపట్ల, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలు) అన్ని జిల్లాల ఎస్టీయూ శాఖల ఆధ్వర్యంలో గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డులోని శ్రీ కన్వెన్షన్‌లో ఈ నెల 23న ఉదయం 9.30 గంటలకు విజయోత్సవ సభ నిర్వహించడం జరుగుతుందని ఎస్టీయూ గుంటూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.పెదబాబు, డీకే సుబ్బారెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్టీయూ బలపరచిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపులో ఎస్టీయూ శాఖలు, కార్యకర్తల పాత్ర ఎంతో ప్రాముఖ్యమైందన్నారు. ఈ అభినందన సభకు ముఖ్యఅతిథులుగా తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఎల్.సాయి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ రెడ్డి, ఏఐఎస్‌టీఎఫ్ జాతీయ ఆర్థిక కార్యదర్శి సీహెచ్ జోసెఫ్ సుధీర్ బాబు హాజరవుతారని తెలిపారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో గల అన్ని విభజిత జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్ టౌన్ ఆధ్వర్యంలో తిరుమల సేవలు

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉదయాస్తమాన సేవలను దర్శించుకునే అవకాశాన్ని రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్ టౌన్ నగర శాఖ విజయవాడ వాసులకు కల్పించింది. విజయవాడ ఏ కన్వెన్షన్ లో రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం శనివారం ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సుప్రభాత సేవ అనంతరం తోమాల సేవ, సహస్ర నామార్చన, అనంతరం పసుపు కొట్టడం, అష్టోత్తర శతకలశాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఉదయభాను, జనసేన నేత మండలి రాజేష్,మాజీ మంత్రి వైసీపీ సీనియర్ నాయకులు వెల్లంపల్లి శ్రీనివాసరావు తదితర ప్రముఖులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు గావించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ మిడ్ టౌన్ విజయవాడ అధ్యక్షుడు గుడిపాటి కిషోర్, చైర్మన్ శ్రీనివాస్ బాలాజీ, కన్వీనర్ యద్ల పార్థసారథి, క్లబ్ సెక్రటరీ బి సుందర్ రెడ్డి మాట్లాడుతూ తిరుమలలో జరిగే విధంగా ఉదయాస్తమాన నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆదివారం ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ కొలువు తోమా ల సేవ సహస్రనామార్చన నిర్వహిస్తామని 10 గంటలకు తిరుప్పా వడ సేవ ఉంటుందన్నారు ఉదయం 10 గంటలకు శ్రీవారి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని సాయంత్రం 5 గంటలకు శ్రీవారి పుష్ప యాగం సందర్భంగా వివిధ రకాల పుష్పాలతో శోభాయాత్ర నిర్వహిస్తామని సాయంత్రం 6 గంటలకు పుష్ప యాగం రాత్రి 9 గంటలకు ఏకాంత సేవతో కార్యక్రమాలు ముగుస్తాయని వివరించారు. శ్రీవారి సేవలతో పాటు భక్తులకు తిరుమల ప్రసాదాన్ని కూడా అందిస్తున్నామని వెల్లడించారు. భక్తులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి సేవలు వీక్షించి తరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు కాసుల బ్రహ్మం సంపత్ వనమా గణేష్, చారు గుండ్ల రమేష్, నంబూరు జీవన్,నూలు కృష్ణారావు, తొండేపు ఉదయ్,గుర్రం రంజిత్, కొల్లిపర రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

గంటా బాలస్వామి కుంటుంబ సభ్యులు సేవ అభినందనీయము - ఫాదర్ గుజ్జుల

విశాలాంధ్ర-గుడివాడ : నేటి యుగంలో తల్లిదండ్రులను అనాథ ఆశ్రమలలో వదిలి వెళ్ళితున్న తరుణంలో 41 సంగలుగా తండ్రి గంటా బాలస్వామి జ్ఞాపకార్థం పేదలకు, వృద్ధుల కోసం దుస్తులు, భోజనం సాధుపాయులు కల్పించడం అభినందనీయమాని ఫాదర్ గుజ్జుల మైఖేలు అన్నారు. శనివారం స్థానిక ఏలూరురోడ్డులోని మౌంట్ కార్మిల్‌మాత (ఆర్‌సియం) దేవలయంలో గంటా బాలస్వామి కుమారులు, కూమార్తెలు ఏర్పాటు చేసిన భోజనం, టిఫిన్, పండ్లులను ఫాదర్ గుజ్జుల మైఖేల్, సహాయ గురువు ఫాదర్ అందుగుల శ్రీకాంత్‌ల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ అధ్యక్షుడు ఏలేటి విలియంజోషి సభ్యులు ఇంటి స్వామిదాసు, వీరబత్తిన జీవరత్నం, వంగా ఆనంద్, మహేష్, బాలరాజు, యుత్ సభ్యులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు పూర్తి సహకారం

విశాలాంధ్ర-గుడివాడ : దివ్యాంగులకు ఉపాధి, ఎడుకేషన్లు ద్వారా అన్ని రంగలలో తీర్చిదిందేకు ప్రపంచ దివ్యాంగుల డవలప్‌మెంట్ ట్రస్టు పౌండర్ చింతకాయల మోహనకుమార్ అన్నారు. శనివారం స్థానిక ఎన్‌టిఆర్ ఇండోర్ స్టేడియంలో ప్రపంచ దివ్యాంగుల సంస్థ ట్రస్టును ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా పౌండర్ మోహనకుమార్ మాట్లాడుతూ దివ్యాంగులను అందుకునేందుకు గుడివాడలో తమ సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్పోర్ట్స్ డైరెక్టర్‌గా ఫంతంగి శివానాగేశ్వరరావును నిమించడం జరిగిందన్నారు. సభ్యులుగా ఎం.రమణమూర్తి, ఎం.వెంకటేశ్వరరావు, రమాదేవి, ఆశాలతలను ఎనుకోవడం జరిగిందన్నారు. వీరి ద్వారా దివ్యాంగులకు అన్ని రంగలో నిలబడే విధంగా చదువుతో పాటు శిక్షణ కల్పించి వారికి ఉపాధి అవకాశాలను చూపిస్తామన్నారు.

నగరంలో అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి చిత్ర యూనిట్ సందడి



విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట : విజయవాడ నగరంలో అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి చిత్ర యూనిట్ సందడి చేసింది.ఏప్రిల్ 11వ తేదీన అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి చిత్రం విడుదల కానుందని,అన్ని వర్గాల ప్రేక్షకులను ఈ చిత్రం ఆకట్టుకుంటుందని చిత్ర కథానాయకుడు ప్రదీప్ మాచిరాజు చెప్పారు.దుర్గమ్మ సన్నిధి నుంచి తమ చిత్ర ప్రమోషన్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం చిత్రం ప్రమోషన్ లో భాగంగా హీరో ప్రదీప్, హీరోయిన్ దీపిక విజయవాడ ఇంద్ర కీలాద్రి పై కొలువైయున్న శ్రీ కనక దుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు.వారికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.దర్శనం అనంతరం దేవస్థాన పండితులు దుర్గమ్మ ప్రసాదం చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం హీరో ప్రదీప్ మాచిరాజు మాట్లాడుతూ..ఏప్రిల్ 11వ తేదీన అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి చిత్రం విడుదల కానుందన్నారు.దుర్గమ్మ సన్నిధి నుంచి చిత్ర ప్రమోషన్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.అన్ని వర్గాల ప్రేక్షకులను ఈ చిత్రం ఆకట్టుకుంటుందన్నారు. అనంతరం హీరోయిన్ దీపిక మాట్లాడుతూ...హీరో ప్రదీప్ తో కలిసి అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి చిత్రంలో నటించడం సంతోషంగా ఉందన్నారు.ఈ చిత్రం తప్పక విజయవంతం అవుతుందని ఆశిస్తున్నాను అన్నారు.ప్రేమ కుటుంబ సన్నివేశాలు పుష్కలంగా ఉన్నాయని, ప్రతి సన్నివేశం ప్రేక్షకులను ఆకట్టుకుంటుందన్నారు.

భారతీయ మార్కెట్లోకి సామ్‌సంగ్ నూతన ఏఐ ఆధారిత గెలాక్సీ బుక్5 సిరీస్ పీసీలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, గెలాక్సీ బుక్5 సిరీస్ దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్నట్లు ప్రకటించింది. అత్యాధునిక పనితీరు, లీనమయ్యే ఏఐ లక్షణాలతో, గెలాక్సీ బుక్5 సిరీస్ తదుపరి స్థాయి ఉత్పాదకత, సృజనాత్మకత, వినోదం కోసం రూపొందించబడింది. ఏఐ ఆధారిత కంప్యూటింగ్‌ను గతంలో కంటే మరింత అందుబాటులోకి తీసుకురావడానికి, ఇంటెల్ కోర్ అల్ట్రాతో గెలాక్సీ బుక్5 సిరీస్ ఇప్పుడు రూ. 114900 నుండి ప్రారంభమవుతుంది. గెలాక్సీ బుక్5 సిరీస్‌ను కొనుగోలు చేసే కస్టమర్‌లు రూ. 10 వేల వరకు బ్యాంక్ క్యాష్‌బ్యాక్, గెలాక్సీ బడ్స్ 3 ప్రోను కేవలం రూ. 7999 పొందవచ్చు. ఈ పరికరాలు 24 నెలల వరకు ఎటువంటి ఖర్చు లేని ఈఎంఐ ఎంపికతో కూడా అందుబాటులో ఉన్నాయి. అదనంగా, విద్యార్థులు ప్రత్యేకంగా 10 శాతం తగ్గింపును పొందవచ్చు.

వాహన రుణ వ్యాపారాన్ని ప్రారంభించిన పూనావాలా ఫిన్ కార్ప్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కన్స్యూమర్ అండ్ యం ఎస్ యం ఈ రుణాలపై దృష్టి సారించిన, సైరస్ పూనావాలా గ్రూప్ ప్రమోట్ చేసిన అయిన పూనావాలా ఫిన్ కార్ప్ లిమిటెడ్ (పీ ఎఫ్ ఎల్), తమ వాణిజ్య వాహన (సివి) సెక్యూర్డ్ లోన్ వ్యాపారాన్ని ప్రారంభించడంతో దాని ఉత్పత్తి శ్రేణిని విస్తరించింది. సివి ఆపరేటర్లకు రవాణా సామర్థ్యాలను మెరుగుపరచడం ద్వారా అవసరమైన లాజిస్టిక్స్ మరియు సరఫరా చైన్ రంగాలను బలోపేతం చేయడం ఈ కొత్త ఆఫర్ లక్ష్యం. ఈ ఆవిష్కరణలో భాగంగా, దాని రిస్క్- ఫస్ట్ విధానంతో అనుసంధానించబడిన సాంకేతిక పరిష్కారాన్ని కూడా పరిచయం చేసింది. ఇది కస్టమర్ల కు డాక్యుమెంటేషన్ ప్రక్రియను తగ్గించడంతో పాటుగా వేగవంతమైన టర్నరౌండ్ సమయం, సౌకర్యవంతమైన ఆన్బోర్డింగ్ అనుభవాన్ని అనుమతిస్తుంది.

ఈకెవైసీలు త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు మండల పరిధిలో గల 3,244 మంది రేషన్ కార్డు దారుల ఈకెవైసీ పెండింగ్ ఉన్నందున సంబంధిత డీలర్ లను సంప్రదించి వారి వద్ద పెండింగ్ ఉన్న ప్రతి రేషన్ కార్డు దారుడు యొక్క ఈకెవైసీ వేలు ముద్రను ఈపోస్ మిషన్ నందు వేయవలసినదిగా గుడ్లవల్లేరు తహసీల్దార్ లోవరాజు శనివారం తెలియజేశారు. ఈ ప్రక్రియలో 5 ఏళ్ళ లోపు గల పిల్లలను మినహాయించి మిగిలిన వారందరూ కూడా తప్పనిసరిగా ఈ యొక్క ఈకెవైసీ ప్రక్రియను ఈ నెల మార్చ్ 31వ తేది లోపు ఈ యొక్క అవకాశమును వినియోగించుకొని పూర్తి చేయవలసినదిగా రాష్ట్ర పౌర సరఫరాల కమీషనర్ ఆదేశించియున్నారని తెలిపారు.

ఏపీ లోని ఇన్వెస్టర్లలో అవగాహన కల్పించేందుకు 'మెగా రిసా' సెమినార్ నిర్వహించిన ఏఎమ్ఎఫ్ఐ, సెబీ

విశాలాంధ్ర- విజయవాడ ఎడ్యుకేషన్ : సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాతో (సెబీ) కలిసి అసోసియేషన్ ఆఫ్ మ్యుచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (ఏఎంఎఫ్ఐ) విజయవాడలో శనివారం 'మెగా రిసా (ఆర్ ఐ ఎస్ ఏ)'ను (రీజనల్ ఇన్వెస్టర్ సెమినార్ ఫర్ అవేర్‌నెస్) విజయవంతంగా నిర్వహించింది. 'మ్యుచువల్ ఫండ్ సహీ హై' అవగాహన కార్యక్రమంలో భాగంగా ఇది నిర్వహించబడింది. ఇన్వెస్టర్లలో కీలకమైన ఆర్థిక పరిజ్ఞానాన్ని పెంపొందించడం, పూర్తి వివరాల దన్నుతో నిర్ణయాలు తీసుకునే విధానాన్ని, బాధ్యతాయుతమైన ఇన్వెస్టింగ్‌ను ప్రోత్సహించడం లక్ష్యంగా ఇది నిర్వహించారు. ఎంఎల్‌వి గద్దె రామ్మోహన్, సెబీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోజ్ కుమార్, ఏఎమ్ఎఫ్ఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ వెంకట్ చలసాని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలువురు ఆర్థిక రంగ ప్రముఖులు ఇందులో పాల్గొన్నారు. అందుబాటులో ఉన్న ఇన్వెస్ట్‌మెంట్ మార్గాలు, ఆర్థిక మార్కెట్లకు సంబంధించిన వివిధ కోణాలు, మోసాల నివారణ, స్మార్ట్ ఇన్వెస్టింగ్ విధానాలపై అవగాహన కల్పించేందుకు 'ఇన్ఫార్మ్‌డ్ ఇన్వెస్టర్ సహీ హై' థీమ్‌తో ఈ సెమినార్ నిర్వహించారు. నిపుణుల సారథ్యంలో ప్యానెల్ డిస్కషన్లు, ఇంటరాక్టివ్ సెషన్లతో పాటు ఆర్థిక అక్షరాస్యత మరింత అందుబాటులోను, ప్రభావవంతంగాను ఉండేలా రూపొందించిన కార్యక్రమాలు ఈ సందర్భంగా నిర్వహించబడ్డాయన్నారు. పరిశ్రమ దిగ్గజాలు, ఆర్థిక రంగ నిపుణులు, నియంత్రణ సంస్థల ప్రతినిధులు మొదలైన వారు పెట్టుబడి వ్యూహాలు, మార్కెట్ ధోరణులు, సంపద సృష్టిలో పూర్తి సమాచారంతో నిర్ణయాలు తీసుకోవాల్సిన ఆవశ్యకత గురించి అమూల్యమైన విషయాలను వివరించారు. మ్యుచువల్ ఫండ్ ద్వారా దీర్ఘకాలిక పెట్టుబడులు పెట్టడం కూడా భారత ఎకానమీకి చోదకశక్తిగా నిలుస్తోంది'' అని ఏఎమ్ఎఫ్ఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ వెంకట్ ఎన్ చలసాని తెలిపారు. ఆర్థిక భద్రత, దీర్ఘకాలిక స్థిరత్వానికి ఇలాంటి అవగాహన కార్యక్రమాలు దోహదపడతాయి'' అని సెబీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోజ్ కుమార్ తెలిపారు.

గ్రూప్ 2 అభ్యర్థులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఏపీపీఎస్సీ గ్రూప్ 2 అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతూ అభ్యర్థులతో గవర్నర్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చినట్లు మాజీ ఎంపీ జి.వి హర్ష కుమార్ కుమారుడు జి.వి.సుందర్ తెలిపారు.శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాను ఓడిపోలేదు కూటమి ప్రభుత్వం చేసిన కుట్రలో ఓడించబడ్డాను అన్నారు.ఎన్నికల ప్రచారంలో అభ్యర్థిగా నేను ఇచ్చిన హామీ మేరకు గ్రూప్ 2 అభ్యర్థులకు న్యాయం చేస్తానని అన్నా దానిలో భాగంగానే గవర్నర్ దృష్టికి తీసుకువెళ్ళామన్నారు.గ్రూప్ 2 రోస్టర్ పాయింట్స్ సరి చేసి పరీక్ష పెట్టాలని కేసు వేశారు.దానిపై ప్రభుత్వం కౌంటర్‌గా అఫిడవిట్ వెయ్యలేదు అందువల్ల కోర్టులో అలానే కొనసాగుతూ ఉంది అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఏపీపీఎస్సీలో ప్రక్షాళన చేస్తానని ముందుగా ఉన్న పాత సభ్యులను మార్చి కొత్త వారిని నియమిస్తామన్నారు. కానీ ఇంతవరకు మార్చలేదు గత జగన్ ప్రభుత్వం ఎలా ఉందో కొత్త ప్రభుత్వం కూడా అలానే ఉందన్నారు.ఏపీపీఎస్సీ నిర్లక్ష్యం కారణం గ్రూప్ 2 అభ్యర్థులు నష్టపోతున్నారని ఇది రాజకీయ పార్టీలకు సంబంధించిన విషయం కాదన్నారు.పరీక్ష రద్దు చేయాలని ఉంది అని సిఎం హోదాలో చెప్పారు ,కానీ రద్దు చేయలేదు అన్నారు. విద్యార్థుల జీవితాలతో రాజకీయాలు చేయొద్దు అని అన్ని రాజకీయ పార్టీలను కోరుతున్నాం అన్నారు.రోస్టర్ పాయింట్స్‌పై ఇప్పటివరకు ప్రభుత్వం అఫిడవిట్ కోర్టులో ఫైల్ చెయ్యలేదు.మరికొన్ని రోజులు అయితే కోర్టులకు వేసవి శెలవులు వస్తాయని దాంతో ఆ కేసుపై నీలిమొఘాలు కమ్ముకుంటాయన్నారు. గవర్నర్‌ను కలిసి ప్రభుత్వానికి మీ ద్వారా ఒక లేఖ రాసి కోర్టులో అఫిడవిట్ వెయ్యమని చెప్పమని అడిగినాము ఆయన సానుకూలంగా స్పందించారు.రోస్టర్ పాయింట్స్‌లో తప్పులు ఉన్నాయి కాబట్టి నోటిఫికేషన్ క్యాన్సిల్ అవుతుంది అని గవర్నర్ తెలిపారు. అలాగే నోటిఫికేషన్ క్యాన్సిల్ అయితే విద్యార్థులు నోటిఫికేషన్‌కి చెల్లించిన డబ్బులకు 2 రూపాయల వడ్డీతో సహా ప్రభుత్వం తిరిగి కట్టాలి అని డిమాండ్ చేశారు.జగన్ హయంలో తప్పు జరిగింది కాబట్టి ఆయన బయటకు వచ్చి అభ్యర్థులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు గ్రూప్ 2 అభ్యర్థులు పాల్గొన్నారు.

వర్గీకరణలో రెల్లి సామాజిక వర్గానికి న్యాయమైన వాటాను ఇవ్వాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఎస్సీ వర్గీకరణలో రెల్లి సామాజిక వర్గానికి రావలసిన న్యాయమైన వాటా దక్కలేదని వాటా నిష్పత్తిని పెంచాలని రెల్లి మేధావుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బండి ఆది సురేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెల్లి కార్పొరేషన్ ను త్వరితగతిన పునరుద్ధరించి రెల్లి సామాజిక వర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు.సంఘం రాష్ట్ర అధ్యక్షులు బండి ఆది సురేంద్ర, ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల రమణమూర్తి,రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు మీసాల ఏడుకొండలు మాట్లాడుతూ ఎస్సీ జాతికి సంబంధించినటువంటి 59 ఉపకులాలలో మూడవ అతి పెద్ద ఉపకులానికి చెందిన రెల్లి, వాటి అనుబంధ కులాలు దశాబ్దాలుగా సామాజిక, ఆర్థిక, రాజకీయ అణచివేతకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం, రాజకీయ పార్టీలు రెల్లి సామాజిక వర్గం విషయంలో ఎప్పటికప్పుడు మొండి చేయి చూపిస్తూనే ఉన్నాయన్నారన్నారు.జనాభాను తక్కువగా చూపడం వల్ల వర్గీకరణలో అన్యాయంగా రోస్టర్ విధానంలో ఒక్క శాతం మాత్రమే రిజర్వేషన్ కల్పించడం వల్ల తమ సామాజిక వర్గానికి అన్యాయం జరిగిందన్నారు.ఈ విధానం వల్ల తమ జీవితాలను కోల్పోవాల్సి వస్తుందన్నారు.అత్యవసరంగా కుల గణన, జనగణన చేపట్టి వర్గీకరణ అమలుపరచాలన్నారు.గతంలో ఉన్నటువంటి రెల్లి కార్పొరేషన్ తిరిగి పునరుద్ధరించి,మా ఫలాలను మేము పంచుకునే అవకాశం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రెల్లి సంఘం నాయకులు సోమీ కమల్,పాలెపు శివకుమార్,ధనాల శ్రీనివాసరావు ముత్యాల మారుతి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ యువతకు అలంకరణ చేపల పెంపకం పై శిక్షణ

విశాలాంధ్ర-ఘంటసాల: ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల ఆధ్వర్యంలో గ్రామీణ యువతకు "అలంకరణ చేపల పెంపకం యాజమాన్య పద్ధతులు" పై జాతీయ మత్స్య అభివృద్ధి మండలి, హైదరాబాద్ వారి సహకారం తో కె.వి.కె లో 5 రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించబడింది. డా,, డి. సుధా రాణి మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా గ్రామీణ యువత కొద్దిపాటి నైపుణ్యం అలవర్చుకొని తక్కువ పెట్టుబడి తో, తక్కువ సమయం కేటాయించి రోజు వారి పనులు ఆటంకం లేకుండా అదనపు ఆదాయం పొందుటకు అపార అవకాశాలు పొందవచ్చున్నారు.మత్స్య శాస్త్రవేత్త జె. యశ్వంత్ కుమార్ మాట్లాడుతూ మంచినీటి సముద్ర నీటి వనరులలో లభించే వివిధ అలంకరణ చేపల రకాలు తెలియ జేశారు. ప్రవల్లిక, టీచింగ్ అసిస్టెంట్, ఫిషరీస్ పాలిటెక్నిక్ కాలేజీ మాట్లాడుతూ అలంకరణ చేపల లక్షణాలు, మానవుని ఆరోగ్యం పై అలంకరణ చేపల ప్రభావం గురించి తెలియజేశారు. కెవికే శాస్త్రవేత్తలు డా. నవీన్ , డా. కృష్ణవేణి గ్రామీణ యువత పాల్గొన్నారు.

ఈకెవైసీలు త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు మండల పరిధిలో గల 3,244 మంది రేషన్ కార్డు దారుల ఈకెవైసీ పెండింగ్ ఉన్నందున సంబంధిత డీలర్ లను సంప్రదించి వారి వద్ద పెండింగ్ ఉన్న ప్రతి రేషన్ కార్డు దారుడు యొక్క ఈకెవైసీ వేలు ముద్రను ఈపోస్ మిషన్ నందు వేయవలసినదిగా గుడ్లవల్లేరు తహసీల్దార్ లోవరాజు శనివారం తెలియజేశారు. ఈ ప్రక్రియలో 5 ఏళ్ళ లోపు గల పిల్లలను మినహాయించి మిగిలిన వారందరూ కూడా తప్పనిసరిగా ఈ యొక్క ఈకెవైసీ ప్రక్రియను ఈ నెల మార్చ్ 31వ తేది లోపు ఈ యొక్క అవకాశమును వినియోగించుకొని పూర్తి చేయవలసినదిగా రాష్ట్ర పౌర సరఫరాల కమీషనర్ ఆదేశించియున్నారని తెలిపారు. ప్రతి రేషన్ కార్డు దారుడు సంబంధిత గ్రామ సచివాలయం దగ్గర గాని లేదా ఎండియు లేదా రేషన్ డీలర్ ను సంప్రదించి పై తెలిపిన పెండింగ్ లో ఉన్న ఈకెవైసీ లను త్వరితగతిన వేలిముద్రలు వేసి పూర్తి చేయవలసినదిగా ఆయన కోరారు.

వర్గీకరణతో మాదిగలకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : వర్గీకరణ వలన ఎస్సీలోని 59 కులాలకు అన్ని రంగాల్లో సమన్యాయం జరగాలి కాని అందుకు విరుద్ధంగా మాలలకు 8,మాదిగలకు 6 శాతం చేయటం ఇదేం న్యాయం అని సీఎం చంద్రబాబును ప్రశ్నిస్తున్నామని ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ తెలిపారు.శనివారం గాంధీనగర్‌లోని వారి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 30 ఏళ్ళ మాదిగల ఉద్యమాన్ని అవమానించే విధంగా చేస్తున్నారని తక్షణం ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుంటే మరో ఉద్యమం తప్పదు అని హెచ్చరించారు.గత ఏడాది ఆగష్టు 1న సుప్రీంకోర్టు తీర్పు సారాంశంలో అత్యంత వెనకబడ్డ కులాలకు జనభా తక్కువ వున్న సరే అవకాశం ఉన్నచోట రిజర్వేషన్లు పెంచమంది, సుప్రీమ్ కోర్టు తీర్పుకి విరుద్ధంగా అభివృద్ధి చెందిన మాలలకు రోస్టర్లో 8 శాతం మొదటగా అవకాశం ఇచ్చి సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు.2026లో జిల్లాను యూనిట్‌గా తీసుకుంటామన్న చంద్రబాబు నిర్ణయం వల్ల మాదిగ ఉద్యోగుల్లో కొన్ని వర్గాల వారికి అన్యాయం జరగబోతుందని ఆవేదన వ్యక్తం చేసారు.అమ్ముడుపోయిన మందకృష్ణ వల్ల ఆంధ్ర మాదిగలకి తీరని అన్యాయం జరిగిందన్నారు. అసెంబ్లీలో తీర్మానం జరగకుండనే ఆంధ్రలో కృష్ణ మాదిగ వర్గం సంబరాలు జరుపుకోవటం సిగ్గుచేటు అన్నారు.తెలంగాణాలో 9 శాతం మాదిగలకు ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డికి అడ్డు పడుతున్న మందకృష్ణ ఆంధ్రాలో 6 శాతం ఇచ్చి మాదిగలకు అన్యాయం చేస్తున్న చంద్రబాబుని పొగడటం ఏమిటని నిలదీశారు.ఆంధ్రా మాదిగ సంఘాలతో త్వరలో సమావేశం నిర్వహించి, భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మందా నాగమల్లేశ్వర రావు, ఆలేటి యేసుపాదం, పులిపాక ప్రవీణ్, పూనూరు జార్జి, ఎర్రంశెట్టి ప్రసాద్ రెల్లి తదితరులు పాల్గొన్నారు.

ప్రవాసాంధ్రులు ప్రగతికి వారధులుగా నిలవాలి: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: గ్రామాల ప్రగతిలో ప్రవాసాంధ్రులు వారధులుగా నిలుస్తూ, ప్రజలకు మంచి చేయడంలో భాగస్వామ్యులు కావాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు. మండలంలోని మామిడి కోళ్ల గ్రామంలో గోల్డ్ అవార్డు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూ.11.45 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన సురక్షిత త్రాగునీటి ప్లాంటును ఎమ్మెల్యే రాము శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్లాంట్ ప్రత్యేకతలను గోల్డ్ అవార్డు ప్రాజెక్ట్ నిర్వాహకులు వెన్ని జెట్టి ఎమ్మెల్యేకు వివరించారు. ప్లాట్ వద్ద ఏర్పాటుచేసిన బాక్సులో ఐదు రూపాయల కాయిన్ వేస్తే 20 లీటర్ల సురక్షిత త్రాగునీరు వస్తుందని జెట్టి చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ మంచి ఆలోచనతో కేవలం ఐదు రూపాయలకే 20 లీటర్ల సురక్షిత త్రాగునీరు అందించేలా గ్రామంలో ప్లాంట్ ఏర్పాటు చేయడం మంచి విషయమన్నారు. మనం ప్రపంచంలో ఎక్కడ ఉన్నా, ఏ స్థాయికి చేరుకున్నా జన్మనిచ్చిన గ్రామాన్ని మర్చిపోకూడదని, గ్రామాల అభివృద్ధిలో ప్రవాసాంధ్రులు భాగస్వామ్యులు కావాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. మామిడికోళ్ల గ్రామానికి చెందిన గోల్డెన్ అవార్డు ప్రాజెక్ట్ సంస్థ నిర్వాహకులు ప్రజలకు మరిన్ని మంచి పనులు చేయాలని సూచించారు. రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించడానికే సీఎం చంద్రబాబు పి 4 ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే రాము అన్నారు. ప్రజలకు మంచి చేయాలనుకునే వారిని ప్రోత్సహించే ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని రాష్ట్ర ప్రగతిలో ఎన్ఆర్ఐలు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. అనంతరం ప్రాజెక్టు నిర్వాహకురాలు వెన్ని జెట్టిను ఎమ్మెల్యే రాము సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి, సర్పంచ్ విజయలక్ష్మి, మండల టిడిపి నాయకులు చంద్రాల చిట్టిబాబు, మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, పాలేటి ఆంజనేయులు, తోట మల్లికార్జున రావు, తోట రాధిక, అల్లూరి శివ శ్రీనివాస్, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, మండల ప్రముఖులు పాల్గొన్నారు.

నేడు గుడ్లవల్లేరులో ప్రజా దర్బార్

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మండల కేంద్రమైన గుడ్లవల్లేరు పంచాయితీ పరిధిలోని సమస్యలు, ఫిర్యాదులు, వినతుల పరిష్కారానికి ఆదివారం స్థానిక గుడ్లవల్లేరు పంచాయితీ కార్యాలయం వేదికగా గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రజా దర్బార్ ను నిర్వహించనున్నట్లు గుడ్లవల్లేరు పంచాయితీ ప్రత్యేక అధికారి మరియు ఎంపిడిఓ టి. విజయ సారధి తెలిపారు. ఈ కార్యక్రమంపై ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి నేరుగా ఎమ్మెల్యే సమస్యలపై వినతులను స్వీకరిస్తారన్నారు. అలాగే వ్యక్తిగత, సామాజిక సమస్యలను ప్రజా దర్బార్లో తమ దృష్టికి తీసుకురావచ్చునని తెలియజేశారు. పంచాయితీ పరిధిలోని అన్ని విభాగాలకు సంబంధించిన సమస్యలపై వినతులు స్వీకరిస్తామన్నారు. గుడ్లవల్లేరు అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఆదివారం ఉదయం 9.00 గంటల నుంచి వినతులను స్వీకరించనున్నట్టు తెలిపారు. ప్రజా దర్బార్ కు వచ్చేటప్పుడు అర్జీదారులు తప్పనిసరిగా తమ ఆధార్ నంబరు ను, తమ ఫోన్ నెంబరు ను వారు సమర్పించే వినతి పత్రంలో నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. గుడ్లవల్లేరు పంచాయితీ పరిధిలో గల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజయసారధి కోరారు.